RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 202 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, ఫిబ్రవరి, 4, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 202 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, February, 4, 2026 | PAGES : 8 RS : 4 /-



## పాకిస్థాన్‌కు ట్రంప్ బిగ్

### టారిఫ్ అంశంలో సీన్ రివర్స్.. భారత్‌కు లాభం, పాక్‌కు నష్టం

ఢిల్లీ,: పాకిస్థాన్‌కు ట్రంప్ భారీ షాక్ ఇచ్చారు! తాజాగా భారత్–అమెరికా మధ్య మరో కీలకమైన వాణిజ్య పరిణామం చోటు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తాజా ఒప్పందం ప్రకారం.. భారత ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న పన్ను 50 శాతం నుంచి నేరుగా 18 శాతానికి తగ్గనుంది. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేస్తామని హామీతో ఈ ఒప్పందం కుదిరింది. ఈ నిర్ణయం పాకిస్థాన్‌కు ఎలా షాక్ అవుతందనే ప్రశ్న మీకు వచ్చే ఉంటుంది. అయితే.. ఈ మధ్య పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ మునీర్‌తో ట్రంప్ ఎంత సానిహిత్యంగా మెరిగారో ప్రత్యేకంగా చెప్పనవరసం లేదు. ఓ వైపు ట్రంప్ చాలా గ్రేట్ అని షరీఫ్, మునీర్ కొనియడుతుంటే.. మరోవైపు.. మునీర్ నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి అని ట్రంప్ చెప్పారు. కానీ.. టారిఫ్ విషయంలో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. ఇక్కడ పాకిస్థాన్‌పై అమెరిక 19 శాతం టారిఫ్‌ను విధించింది.



మన సహనమే విజయానికి

## బాట

### విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
### అదే ఇప్పుడు మనలను ముందుకు తీసుకెళ్లింది
### అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
### ఎన్‌డిఏ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3: ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతోవాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారింద ని ప్రధాని మోడీఅన్నారు. ఇది ఓచారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని (ట్రేడ్ డీల్)'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యా రు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ..భారత్, అమెరికా మధ్య కుదిరినట్రేడ్ డీల్ కారణంగా ఇరుదేశాల పరస్పరసుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు.



భారత్ కు శుభవార్త చెప్పిన..

## ట్రంప్

### టారిఫ్ లు తగ్గింపు

- ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్ కాల్
- అనంతరం ట్రూత్ సోషల్ లో పోస్టు
- టారిఫ్ లు 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు

ఢిల్లీ,: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై టారిఫ్ ల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ పై ఇంతకుముందు విధించిన ప్రతీకార టారిఫ్ లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ లో పోస్టు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడిన అనంతరం ఈ ప్రకటన వెలువడడం ప్రాధాన్యత సంతరించుకుంది.




### మున్సిపల్ ఎన్నికల్లో జమాఖర్చులపై

## నిఘా

### ప్రతిపైసనూ లెక్కించనున్న అధికారులు

**నిజామాబాద్, ఫిబ్రవరి 3,తెలంగాణ దిశ :** మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించనున్నారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్దులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోష ల్ మీడియా ఖర్చు చేపించారా?

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 : ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతోమీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచు కోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు.



### దేశ గోప్యతను

## అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించచకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం




### రైతులకు తీవ్ర ద్రోహం చేసిన

## మోడీ

### ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి
### అమెరికాతో వాణిజ్య ఒప్పందపై అఖిలేశ్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 : భారత్ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఒప్పందంతో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం దేశ రైతులకు తీవ్ర ద్రోహం చేసిందని ఆయన ఫైర్ అయ్యారు. ఈ ఒప్పందం వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్‌ను తెరవడం.. దాదాపు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ద్రోహం చేసినట్లేనని ఆయన ఆరోపించారు.



### ఫోన్ ట్యాపింగ్ తేలుతుందా..

## ముంచుతుందా..?

**హైదరాబాద్, ఫిబ్రవరి 3,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్న కీలకమైన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కీలక దశకు చేరుకుంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను ప్రత్యేక దర్యాప్తు బృందం నాలుగున్నర గంటలకు పైగా సుదీర్ఘంగా విచారించింది. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభమైన ఈ విచారణలో కేసీఆర్‌కు సిట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.గతంలో సాక్షులిచ్చిన ఆధారాలు ముందు పెట్టి మాజీ సీఎం కేసీఆర్ ను సిట్ బృందం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు దగ్గర నుంచి ఫోన్ ట్యాపింగ్ వరకూ అన్ని అంశాలపైనా ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు ఎవరి సూచనలతో జారీ అయ్యాయనే విషయంపై, నిర్ణయ ప్రక్రియలో కేసీఆర్ పాత్రపై సిట్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ చేయమని ఆదేశాలు జారీ చేశారా..? అని కేసీఆర్‌ని సిట్ బృందం ప్రశ్నించినట్లు తెలుస్తోంది.'ఫోన్ ట్యాపింగ్ చేయమని ఇంటెలిజెన్స్ అధికారులకు మీరు స్వయంగా ఆదేశాలు జారీ చేశారా?' అనే ప్రశ్నను స్పష్టంగా అడిగినట్లు సమాచారం.

**హైదరాబాద్,ఫిబ్రవరి 3,తెలంగాణ దిశ:** కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టా రని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడా నికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమె రికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజు లు చదువుకున్నా..

రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకో లేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్ల ర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. హైదరాబాద్ లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే,



### కేసీఆర్‌పై కడుపులో కత్తులు..

## నోటిలో విషం

### రేవంత్ రెడ్డి విమర్శలపై మండిపడ్డ హరీష్ రావు

# ఎన్నికల నిర్వహణలో అబ్జర్వర్లు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

## - జిల్లా సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధిఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకురాలు మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. పోలింగ్ బూత్ లో చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలన చేసుకోవాలని, అలాగే పోలింగ్ బూతు లోపల, బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేయాలని సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ తీసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్ల ఆధ్వర్యంలో పని చేయాల్సి ఉంటుందని, ప్రతి పోలింగ్ బూత్ కు ఒక మైక్రో అబ్జర్వర్ ను నియమించడం జరుగుతుందని అన్నారు. విధులు నిర్వహించే సమయంలో తప్పకుండా గుర్తింపు కార్డు ధరించి ఉండాలని సూచించారు. పోలింగ్ ముందు రోజే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలకు చేరకుని మాక్ పోలింగ్ విధానాన్ని, ఓటర్లు ఓటింగ్ చేసే విధానం, అదే విధంగా పోలింగ్ ఎజెంట్ల నియామకాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ అధికారుల పని విధానాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒక్కసారి ఓటింగ్ శాతంని



తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవాంఛిత సంఘటనలు జరిగే పరిస్థితులను గమనిస్తూ, ఏవైనా ఉంటే పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. పోలింగ్ అధికారి పోలింగ్ బూతు లో జరిగే అంశాలన్నీూ డైరీ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలిస్తూ ఉండాలని అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ఏ సమయానికి ప్రారంభం, ఏ సమయానికి ముగుస్తుందో నమోదు చేయాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో వెళ్తున్న వారికి ఓటర్ గుర్తింపు కార్డు, ఇతర సమానమైన గుర్తింపు కార్డులు ఉన్నాయా లేదా గమనించాలని అన్నారు. ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించారా లేదా చూడాలని అన్నారు. ఒకవేళ సమయం ముగిస్తే ఎంతమంది క్యూలో నిలబడి ఉన్నారో వారికి స్లిప్ లు ఇచ్చారా లేదా అని గమనించాలని సూచించారు. పోలింగ్ ముగిశాక ఫారం లు సరిగా నింపారా లేదా అనే అంశాన్ని రిపోర్ట్ లో నమోదు చేయాలని సూచించారు. తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణనిచ్చారు.



# బాచుపల్లి స్మశాన వాటికను తొలగించవద్దు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :బాచుపల్లిలో గత దశాబ్దాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. మంగళవారం బాచుపల్లి గ్రామస్తులు మంత్రికి సమస్యను వివరించారు. గత 50 సంవత్సరాలుగా ఈ స్మశాన వాటిక స్థానికులకు అందుబాటులో ఉందని, దీనిని మండల పరిషత్, మున్సిపల్ నిధులను కూడా వెచ్చించి అభివృద్ధి పరచాలని గ్రామస్తులు మంత్రికి వివరించారు. గత కొన్ని రోజులుగా సమీప కాలనీవాసులు ఈ స్మశాన వాటిక విషయంలో వ్యతిరేకంగా వ్యవహరిస్తూ స్మశాన వాటికను తొలగించాలని డిమాండ్ చేస్తూ కోర్టును కూడా ఆశ్రయించారని గ్రామస్తులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దానిని కొనసాగించేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను మంత్రి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి, బాచుపల్లి స్థానికులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :నిజాంపేట సర్కిల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను తక్షణమే ఇక్కడి నుండి తొలగించి శాస్త్రీయ పద్ధతిలో చెత్త తరలింపు ప్రక్రియను చేపట్టాలని కోరుతూ స్థానికులు డంపింగ్ యార్డ్ వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే సాయి నగర్ కాలనీ, డబల్ బెడ్ రూమ్స్ తదితర బస్తీలు ఉన్నందున ఆయా కాలనీలో వాసులకు చెడు వాసనలతో ఇబ్బంది కరంగా ఉందని కాబట్టి కాలనీలకు దూరంగా డంపింగ్ యార్డ్ నెలకొల్పాలని స్థానికులు సూచించారు. 2020 సంవత్సరంలో ఇక్కడ డంపింగ్ యార్డ్ ను ఓపెన్ చేశారని ఆనాడు నాడు 180 టన్నుల చెత్తను స్థానికంగా ఇళ్ల నుంచి సేకరించి ఇక్కడ స్టోరేజ్ చేసి జవహర్ నగర్ డ్రంపింగ్ యార్డ్ కు తరలించే వారిని గుర్తు చేశారు. డంపింగ్ యార్డ్ చెత్త తరలింపు విషయంలో సదర్ కాంట్రాక్టర్ కి లబ్ధి చేకూర్చడానికి దాదాపు ఏడు సంవత్సరాల నుంచి రూ.15 నుంచి 25 కోట్లు ఒకే ట్రాన్స్ పోర్ట్ కంపెనీకి టెండర్ దక్కేటట్లు వ్యవహరించారని ఆయన విమర్శించారు. చెత్త తరలింపు ప్రక్రియలో అవకతవకలపై 2025 విజిలెన్స్ కమిషన్ కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్న సమయంలో ఎలాంటి పేమెంట్ చేయమని సంబంధిత కాంట్రాక్టర్కు ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ లెటర్ ఇవ్వడం



జరిగిందని కాలనీవాసులు తెలిపారు. కానీ మళ్ళీ 2020 సంవత్సరంలో దాదాపు 300 కోట్ల నిధులను నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిపినట్లు తెలుస్తుందని వారి విమర్శించారు. స్థానికంగా డంపింగ్ యార్డ్ ఉండడంవల్ల డబుల్ బెడ్ రూమ్స్ వాసులు పలు రకాల వ్యాధులకు, వాసన మరియు రోడ్లపైకి చెత్త నుండి వచ్చే కలుషిత నీరు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని అధికారులు దృష్టి సారించి ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలించి స్థానికుల ఆరోగ్యాలను కాపాడాలని స్థానికులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆకుల సతీష్, అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పాండు, మోహన్, నందు, కుమార్, మోహన్, రజిత, రోశమ్మ, అశోక్ కుమార్, స్థానిక డబల్ బెడ్ రూమ్స్ వాసులు పాల్గొన్నారు.

# బాపునగర్ ఈద్గా అభివృద్ధికి కృషి చేస్తా

## - కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :శేరిలింగంపల్లి డివిజన్ బాపునగర్ లోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఈద్గా ను ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్గా ఒకే సారి వేల సంఖ్యలో ప్రజలను ఏకం చేస్తుందని అన్నారు. ఇది కుల, మత, ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా అందరూ భుజం భుజం కలిపి ప్రార్థించేలా చేస్తూ సామాజిక సమానత్వాన్ని చాటే ఒక పవిత్రమైన ప్రదేశమని పేర్కొన్నారు. ఈద్గా ను కాపుడుకునే భాద్యత మనందరిపై ఉందని ఎవరు అపోహాలకు గురవద్దని ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గారి సహకారంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా తాను కార్పొరేటర్ గా గెలిచిన వెంటనే ముస్లిం సోదరుల కొరకు ఈద్గా



ఆవరణలో స్టోన్ ఫ్లోరింగ్ వేయించానని, అది ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నందున సీసీ ఫ్లోరింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గా, కబురుస్తాన్ లలో పరిశుభ్రత పాటించాలని, పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్డు, స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లై తదితరాలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించానని, సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాకీర్, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆజాం, గఫర్, జావేద్, ఖాదర్ ఖాన్, అశోక్, షేబాజ్ యాబా, టిల్లు, తాహెర్, దస్తగిర్, అలీం, అజాజ్, షకీల్, రియాజ్, ముక్రం, షాకీర్, గౌస్, ఖలీం, మహేష్ చారీ, ముంతాజ్ బేగం స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తా

## - అడ్డగుట్ట కాలనీలో పర్యటించిన

## - పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీలో పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. అడ్డగుట్ట సొసైటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లను ఆక్రమించి, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, దీంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీకి కాలనీవాసులు పలుమార్లు చైర్మన్ ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ



మంగళవారం స్వయంగా రంగంలోకి దిగి, రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టులు, షాపులను అధికారులతో కలిసి తొలగించారు. ఈ చర్యతో అడ్డగుట్ట సొసైటీ మహిళలు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆరెకపూడి గాంధీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారం చేసుకోవడం ఎవరికీ నిషేధం కాదు. కానీ ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లు, ఫుట్‌పాత్‌లపై అక్రమంగా షాపులు, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ప్రజా సమస్యలపై నిర్దాక్షిణ్యంగా చర్యలు కొనసాగుతాయని చైర్మన్ గాంధీ స్పష్టం చేశారు. అడ్డగుట్ట కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, ఏ చిన్న సమస్య అయిన కార్పొరేటర్ దృష్టికి గాని, తన దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి జాతర



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :తన స్వగ్రామమైన కుత్బుల్లాపూర్‌లో కొలువుదీరిన శ్రీ వేణుగోపాల స్వామి జాతరలో బిఆర్ఎస్ ఎల్ పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరలు దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి నిర్వహించే పవిత్ర ఉత్సవాలని, అలాగే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే గొప్ప ఉత్సవాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు, అలాగే గ్రామాభివృద్ధితో పాటు సంప్రదాయాలను కాపాడటమే తమ లక్ష్యమని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఇంద్రసింగ్ ఠాకూర్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, బలవంత రెడ్డి పటేల్, సామల నరసింహ రెడ్డి, పెద్ది మల్లేష్, మురళి గౌడ్, నార్లకంటి నాగేష్, బిక్షపతి గౌడ్, నరహరి, కె. ఎం. ప్రకాష్ గౌడ్, నార్లకంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, డివిజన్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు, మహిళల రక్షణపై కాచిగూడ పోలీసుల అవగాహన కార్యక్రమం





**కాచిగూడ, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కాచిగూడ పోలీసులు ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాచిగూడ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ షీ టీం సభ్యులతో కలిసి కాచిగూడ బస్ స్టేషన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రయాణికులను ఉద్దేశించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో అనవసర లింకులు ఓపెన్ చేయకుండా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయరాదని సూచించారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే మహిళల రక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీటీమ్ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొని ప్రయాణికులను చైతన్యం చేశారు. కాచిగూడ పోలీసుల ఈ కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి. కర్ణన్ కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రజాసమస్యలను ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి



పనుల ఆలస్యం, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి పలు కీలక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన కమిషనర్ సమస్యలను పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## న్యాయమూర్తులపై పని ఒత్తిడి

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి. కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ద తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరిం చడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

## జిల్లాలో 136 పోలింగ్ బూత్ లకు 818 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్ల ఎంపిక






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహించుటకు గాను పిఒ, ఎపిఓలను రాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల సమక్షంలో మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన 68 వార్డులకు గాను 136 పోలింగ్ బూతులలో 818 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లను ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహణ కోసం ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఓ విజయ కుమారి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 68 వార్డులకు 348 మంది పోటీ

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** : మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం ముగియడంతో జిల్లాలోని 68 వార్డులకు 348 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇందులో అలియాబాద్ మున్సిపాలిటీ లోని 20 వార్డులకు 94 మంది రంగంలో ఉన్నారు.

మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలో 24 వార్డులకు గాను 112 మంది అభ్యర్థులు, ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు గాను 142 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. చివరి రోజు మంగళవారం 65 మంది అభ్యర్థులు రంగంలో నుంచి తప్పుకున్నారు. ఇందులో అలియాబాద్ మున్సిపాలిటీ నుంచి పదిమంది, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ నుంచి 19 మంది, ఎల్లంపేట మున్సిపాలిటీ నుంచి 36 మంది రంగం నుంచి తప్పుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయా పార్టీల అభ్యర్థులకు కేటాయించిన బి ఫామ్ లను ఎన్నికల అధికారులకు అందజేశారు.

## ఏడాదిలో కండోమ్స్ కోసం లక్ష రూపాయిలు

### వాడు మగాడురా బుజ్జీ

ముంబై, : మరికొద్ది రోజుల్లో 2025 కాలగర్భంలో కలిసిపోనుంది.. ఈ నేపథ్యంలో ఈ ఏడాదికి సంబంధించిన అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఈ కామర్స్ అనేది ప్రస్తుతం మన జీవితంతో అవినాభావ సంబంధాన్ని ఏర్పరచుకున్న నేపథ్యంలో.. ఈ కామర్స్ సంస్థలు తమ లావాదేవీలను వెల్లడిస్తుంటాయి. తమకు ఎదురైన అనుభవాలను పంచుకుంటాయి. మనదేశంలో ఈ కామర్స్ సంస్థలలో దిగ్గజ కంపెనీ ఇన్ స్టా మార్ట్ ఈ ఏడాదికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.ఆ సంస్థ వెల్లడించిన ఈ ఏడాది వార్షిక నివేదిక ప్రకారం.. అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బెంగళూరు నగరానికి చెందిన ఓ వ్యక్తి అత్యంత కనిష్టంగా ఖర్చు పెట్టాడు. అతడు కేవలం పది రూపాయల ఆర్డర్ మాత్రమే ఇచ్చాడు. పది రూపాయల విలువైన ప్రింట్ అవుట్‌కావాలని అతడు ఆర్డర్ పెట్టాడు. వాటిని మాత్రమే అతడు తెప్పించుకున్నాడు. ఈ ఏడాది ఇన్స్టా మార్ట్ లో అత్యంత కనిష్టమైన లావాదేవి ఇదేనని ఆ సంస్థ పేర్కొంది.. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ వ్యక్తి లేటెస్ట్ ఐఫోన్ కోసం ఏకంగా 4.3 లక్షలు ఖర్చు పెట్టాడు.. ఇది అత్యంత ఖరీదైన లావాదేవీ అని ఇన్స్టా మార్ట్ ప్రకటించింది.

## చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడి అరెస్టు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ, సీసీఎస్ బృందాలతో కలిసి అరెస్ట్ చేశామని చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శేరిలింగంపల్లి ఏసీపీ సిహెచ్ వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. చందానగర్ పోలీసులకు రెండు చైన్ స్నాచింగ్లకు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందాయన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడన్నారు. అదే సమయంలో సమీపంలోనే మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపీనగర్‌కు చెందిన డి.రాజేష్ (32)గా గుర్తించామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

## బాచుపల్లిలో ఘనంగా శ్రీ ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవాలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ)** :బాచుపల్లి కాలనీలోని శ్రీ ఎల్లమ్మ తల్లి 19వ వార్షికోత్సవ మహోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్‌నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా,సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను రాజశేఖర్ రెడ్డి,కొలను జీవన్ రెడ్డి, కొలను బాల్ రెడ్డి,సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, వన్నీరు గణేష్, మైసి గారి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## కార్పొరేట్ స్వామ్యం




మన దేశ ఎన్నికల వ్యవస్థలో రాజకీయ అధికారానికి డబ్బుకు మధ్య ఉన్న అనుబంధం కొత్త కాదు కానీ నరేంద్ర మోడీ నేతృత్వంలో ని బిజెపి ప్రభుత్వ హయాంలో ఈ బంధం కొత్త పుంతలు తొక్కింది. ఇది ఎంత వికృతంగా మారిందో, ఎంతగా వ్యవస్థాకృతమైందో ఇప్పుడు స్పష్టంగా బయటపడుతోంది. 2024 ఫిబ్రవరిలో ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గోప్యతగా సాగిన రాజకీయ నిధుల (ఎలక్టోరల్ బాండ్స్) తీరును బట్టబయలు చేసింది. సొంత ప్రయోజనాల కోసం అధికారం లో ఉన్న పార్టీతో కుమ్మక్కు కావడం, లేదా వ్యవస్థలను ఎక్కడ ఉసిగొల్పుతుందోనన్న భయమో ఆ నిధుల వెల్లువకు కారణమని స్పష్టమైంది. అయితే ఆ తీర్పు తర్వాత పరిణామాలు చూస్తే నిధుల ప్రవాహం ఏమాత్రం తగ్గలేదని, మార్గం మాత్రమే మారిందని అర్ధమవుతోంది. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం 2024-25లో రాజకీయ పార్టీలకు వచ్చిన మొత్తం విరాళాల్లో 85 శాతం ఒక్క బిజెపికే దక్కాయి. గత ఏడాది ఇది 56 శాతమే. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే బిజెపికి ఆరువేల కోట్ల రూపాయలకు పైగా నిధులు లభించాయి. ఇది ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నిధులతో పోల్చుకుంటే దాదాపు 12 రెట్లు ఎక్కువ! మరికొన్ని పార్టీలకూ కొంత మొత్తం నిధులు సమకూరినా అవి అడుగు, బొడుగే! కార్పొరేట్ల నుండి ఏ రూపంలోనూ నిధులు స్వీకరిం చేది లేదని సిపిఎం ఇప్పటికే ప్రకటించి అమలు చేస్తున్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే, కార్పొరేట్ రంగమంతా తన పెట్టుబడులను అధికారపార్టీ వైపునకు మళ్ళించడమే ఇక్కడ ముఖ్యమైన అంశం. అలా ఎందుకు జరిగిందన్నదే కీలక ప్రశ్న! 2018 నుంచి 2024 వరకు కొనసాగిన ఎన్నికల బాండ్ల వ్యవస్థలోనూ బిజెపినే ప్రధాన లబ్ధిదారు. ఈ పథకం, కార్పొరేట్లకు పూర్తి గోప్యత కల్పించింది. భయం లేకుండా విరాళాలు ఇవ్వడం, తమకు కావాల్సిన పని చేయించుకోవడం ఇదే ఆ వ్యవస్థ యొక్క అసలు రూపం. సుప్రీం తీర్పుతో ఈ విధానం రద్దు అయినట్టు కనపడినప్పటికీ పరోక్షంగా అదే కొనసాగుతోంది. తేడా ఏమిటంటే, బాండ్లకు బదులుగా ఎన్నికల ట్రస్టుల ద్వారా విరాళాలు వెళ్తున్నాయి. పార్టీకి, విరాళమిచ్చే సంస్థకు మధ్య ఉన్న సంబంధాన్ని కొత్త మార్గం కూడా పూర్తిగా మూసివేయడం లేదు. ధన ప్రవాహాన్నీ, దాని గోప్యతను ఏమాత్రం మార్చలేదు. దీని అర్థం సుప్రీంకోర్టు ఒక తలుపు మూస్తే, కార్పొరేట్ రాజకీయాలు మరో తలుపును తెరుచుకున్నాయనే! పూడెంట్, ప్రోగ్రెసివ్, ఎబి జనరల్ వంటి ఎన్నికల ట్రస్టుల వెనుక దేశంలోని అతి పెద్ద కార్పొరేట్ సంస్థలు ఉండటం ఈ వాస్తవాన్నే ఎత్తి చూపుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నెలల్లోనే బిజెపికి విరాళాలు విపరీతంగా పెరగడమే దీనికి నిదర్శనం. ఇక్కడ అసలు ప్రమాదం ప్రజాస్వామ్యానికి కలిగే నష్టం. ఒకే పార్టీ వద్ద అపారమైన ఆర్థిక వనరులు కేంద్రీకృతమైతే ఎన్నికలలో పోటీ సమానస్థాయిలో ఉండదు. ఏకపక్ష ప్రచారం సాగుతుంది. మీడియా కథనాలు సైతం వక్రీకరణకు గురవుతాయి. కాబట్టి ప్రజలు వాస్తవాలను తెలుసుకోలేరు. ఈ వికృత ధోరణిని మీడియా లో ఇప్పటికే చూస్తున్నాం. ఓటర్లను ప్రలోభపెట్టడం విపరీతంగా సాగుతుంది.

## గాజా వాసులను వెంటాడుతున్న మృత్యువు

ఇప్పటికే అనేక కష్టాలను ఎదుర్కొంటున్న గాజావాసులను కొత్త ఇబ్బందులు చుట్టుముడుతున్నాయి. వైద్య సాయం కోసం ఎదురు చూపులు చూస్తున్న గాజా వాసుల విషయంలో ఇజ్రాయిల్ మరింత అమానుషంగా వ్యవహరిస్తోంది. వారిని మృత్యుముఖంలోకి నెడుతోంది. గాజాలో ఆరోగ్య వ్యవస్థ ఇప్పటికే కుదేలయింది. తాజాగా ఇజ్రాయిల్ చర్యలతో ఏ క్షణాన అయినా కుప్పకూలిపోయే ప్రమాదం తలెత్తింది. గాజాలోకి వైద్య పరికరాలు, మందులు ప్రవేశించకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటుం డడంతో వేలాది మంది రోగులను మృత్యువు వెంటాడుతోంది. గాజాలోని ఆస్పత్రులలో పరిస్థితి దారుణంగా, భయానకంగా ఉన్నదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ మునీర్ అల్-బర్ష్ తెలిపారు. అత్యవసర వైద్య సరఫరాలను ఇజ్రాయిల్ అడ్డుకుంటోందని, ఫలితంగా కీలక కేసులకు వైద్యులు చికిత్స అందించలేకపోతున్నారని చెప్పారు. అయితే, అత్యవసర మందులు, వైద్య పరికరాలను గాజాలోకి ఇజ్రాయిల్ సైన్యం అనుమతించకపోవడంతో రోగుల ప్రాణాలు కాపాడేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరవుతున్నాయని గాజా వైద్యులు చాలా కాలంగా చెబుతూనే ఉన్నారు. అక్టోబరులో కాల్పుల విరమణ అమలులోకి వచ్చినప్పటికీ హమాస్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘిస్తోంది. వైద్య సహాయక వాహనాలను గాజాలోకి ప్రవేశించనివ్వడం లేదు. దీంతో మందులు, వైద్య సరఫరాల కొరత తీవ్రంగా ఉన్నదని, ముఖ్యంగా శస్త్రచికిత్సలు చేసేందుకు అవసరమైన సామగ్రి అందుబాటులో లేదని వైద్యులు చెబుతున్నారు. దీనికితోడు కరెంటు కష్టాలు, జనరేటర్ల కొరత వెంటాడుతోందని వారు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం పాలస్తీనా అథారిటీ ఏర్పడిన తర్వాత ఇంతటి ప్రమాదకర పరిస్థితి ఎన్నడూ ఎదురవలేదని మునీర్ అల్-బర్ష్ చెప్పారు. రెండు సంవత్సరాలకు పైగా కొనసాగిన యుద్ధంలో దాదాపు గాజా ఆస్పత్రులన్నింటి పైన దాడులు జరిగాయి. ఫలితంగా వైద్య సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. 34 ఆస్పత్రులు సహా 125 ఆరోగ్య కేంద్రాలకు నష్టం వాటిల్లింది. చికిత్స అందకపోవడంతో సుమారు నాలుగు వేల మంది గ్లుకోమా రోగులు శాశ్వతంగా కంటిచూపును కోల్పోయే ప్రమాదం తలెత్తింది. విదేశాలలో చికిత్స కోసం అనుమతి పొందేందుకు దరఖాస్తు చేసుకున్న 1,156 మంది రోగులు అది రాకముందే ప్రాణాలు కోల్పోయారు. అలాగే, గూడును కోల్పోయి తాత్కాలిక శిబిరాలలో తలదాచుకుంటున్న 40 వేల మంది గర్భిణుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఐదు సంవత్సరాల లోపు వయసున్న మూడు లక్షల మందికి పైగా పిల్లలు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు.

# చపాతీ తినడం మానేస్తున్నారా....?



గోధుమ పిండితో చేసే వంటకాలు చాలా మందికి సాధారణ ఆహారం, కానీ గోధుమ పిండి ఆరోగ్యానికి హానికరం అని కొందరు అంటుంటారు. కానీ ఇది ఎంతవరకు నిజం..? రోజూ చపాతీలు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయా..? భారతీయ వంటకాల్లో చపాతీ చాలా ముఖ్యమైనది. చాలా మంది రోజులో ఒక్కసారైనా చపాతీ తింటారు.

కానీ ఇటీవల కాలంలో ఫిట్‌నెస్ విషయంలో శ్రద్ధ పెరిగిన చాలామంది ప్రజలు చపాతీ తినడం మానేస్తున్నారు. గోధుమల్లో గ్లూటెన్ అనే పదార్థం ఉంటుందని, ఇది ఆరోగ్యానికి హానికరమని కొందరు భావిస్తున్నారు. చపాతీ తినడం వల్ల బరువు పెరుగుతుందని, షుగర్ లెవెల్స్ పెరుగుతాయని కూడా నమ్ముతున్నారు. అయితే నిజంగా చపాతీ తినడం హానికరమా? హెూలిస్టిక్ డైటీషియన్ డాక్టర్ గీతికా చోప్రా ప్రకారం.. గోధుమ అనేది ఒక సంక్లిష్ట కార్బోహైడ్రేట్. ఇది రోజంతా మీ శక్తి స్థాయిలను నిలకడగా ఉంచడంలో సహాయపడుతుంది. శుద్ధి చేసిన పిండి లాంటి సాధారణ కార్బోహైడ్రేట్లు శక్తిని త్వరగా పెంచి, త్వరగా తగ్గిస్తాయి. కానీ గోధుమ రోటీలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. బరువు నియంత్రణ: చపాతీ త్వరగా కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీనివల్ల అతిగా తినడాన్ని తగ్గించుకోవచ్చు, తద్వారా బరువును నియంత్రించుకోవచ్చు. కండరాల పెరుగుదల: గోధుమల్లో కండరాల నిర్మాణానికి అవసరమైన ప్రోటీన్ ఉంటుంది. విటమిన్లు, ఖనిజాలు: ఇందులో విటమిన్ బి, ఐరన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి జీవక్రియ, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి. కొంతమందికి గ్లూటెన్ పడదు. అలాంటి వారికి చపాతీ తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి, గోధుమలకు బదులుగా రాగి, జొన్న వంటి గ్లూటెన్ రహిత పిండితో చేసిన రోటీలను తీసుకోవడం మంచిది. ఒకవేళ మీకు గ్లూటెన్ పడకపోతేనే గోధుమ రోటీని మానేయండి. మిగిలిన వారందరికీ గోధుమ రోటీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉన్న పోషకాలు మీ మొత్తం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి.


## ఉదయం లేవగానే టీ తాగుతున్నారా...?



మీలో చాలామందికి ఉదయం నిద్ర లేవగానే ఒక వేడి వేడి కప్పు టీ తాగే అలవాటు ఉంటుంది కదా? కానీ, ఈ అలవాటు మన ఆరోగ్యానికి చాలా నష్టం కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో నేరుగా టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇది మీ జీర్ణవ్యవస్థను, జీవక్రియను దెబ్బతీస్తుంది, అసిడిటీ సమస్యలను పెంచుతుంది.అయితే, ఈ సమస్యకు ఒక సులభమైన పరిష్కారం ఉంది. అదేంటంటే... టీ తాగే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం. ఇలా చేయడం వల్ల టీలో ఉండే కెఫిన్ ప్రభావం శరీరంలో తగ్గుతుంది. అంతేకాకుండా, ఇది కడుపులోని ఆమ్లాన్ని పలుచబరిచి, టీ వల్ల వచ్చే కడుపు మంట, అసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి, రోజూ ఉదయం టీ తాగే అలవాటు ఉన్నవారు ఖచ్చితంగా ఈ చిట్కా పాటించడం మంచిది.

టీ అనేది మంచి శక్తిని ఇచ్చే పానీయం. అయితే, దానిని సరైన పద్ధతిలో తీసుకోవడం చాలా ముఖ్యం. టీ తాగే ముందు నీరు తాగడం వల్ల కలిగే మరో ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ఇది మన శరీరంలో అసిడిటీని నియంత్రిస్తుంది. ఇది ముఖ్యంగా అసిడిటీ సమస్యలతో బాధపడేవారికి ఎంతో మేలు చేస్తుంది. ఇలా చేయడం వల్ల టీలోని కొన్ని పదార్థాలు కడుపులో ప్రతికూల ప్రభావాన్ని చూపకుండా సహాయపడతాయి. కాబట్టి, ఇకపై మీరు టీ తాగడానికి ముందు ఒక గ్లాసు నీరు తాగడాన్ని ఒక అలవాటుగా చేసుకోండి. ఈ చిన్న మార్పు మీ జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఆరోగ్యకరమైన అలవాటుతో మీ రోజును మొదలు పెట్టండి!

## కిడ్నీలు పాడైపోయినప్పుడు కనిపించే లక్షణాలు




శరీరంలో పేరుకున్న వ్యర్థాలను సరైన విధంగా బయటకు పంపించడంలో లివర్ తరవాత కిడ్నీలదే కీలక పాత్ర. యూరిన్ ద్వారా మురికిని బయటకు పంపేస్తాయి మూత్ర పిండాలు.అంతే కాదు. రక్తాన్ని శుద్ధి చేయడంలోనూ, నీటి నిల్వను నియంత్రించడంలోనూ కిడ్నీలు ఎంతో బాగా పని చేస్తాయి. అయితే..కొన్ని సార్లు ఈ పని తీరులో మార్పులు చూస్తారు. అందుకు ముఖ్య కారణం ఇవి దెబ్బ తినడం. ఎప్పుడైతే కిడ్నీలు దెబ్బ తింటాయో అప్పటి నుంచి టాక్సిన్స్ బాడీలో పేరుకుపోతాయి. సరైన విధంగా మురికి బయటకు వెళ్లిపోదు. ఫలితంగా రకరకాల సమస్యలు వస్తాయి. కిడ్నీలు దెబ్బ తిన్నప్పుడు ప్రాథమికంగా కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని సరైన విధంగా గమనించకపోతే సమస్య తీవ్రమవుతుంది. మరి ప్రాథమికంగా కనిపించే ఆ లక్షణాలేంటి. ఎలా వాటిని గుర్తించాలో తెలుసుకోండి.

ఇందాకే చెప్పుకున్నట్టుగా కిడ్నీలు రక్తాన్ని ఫిల్టర్ చేసి, టాక్సిన్స్ ని బయటకు పంపుతాయి. వీటి పనే అది. ఎప్పుడైతే ఇందుకు అంతరాయం కలుగుతుందో అప్పుడే కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని మెడికల్ పరిభాషలో చెబుతుంటారు. నిజానికి కిడ్నీలు ఉన్నట్టుండి పాడైపోవు. అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, లైఫ్ స్టైల్ సరిగా లేకపోవడం, మసాలా ఫుడ్స్ అతిగా తినడం లాంటి కారణాల వల్ల మూత్రపిండాల పని తీరుపై ప్రభావం పడుతుంది. అధికంగా సాల్ట్, ప్రోటీన్ తీసుకున్నా ఇవే ఇబ్బందులు వస్తాయి. అయితే ఇంకొంత మంది విపరీతంగా స్మోకింగ్, డ్రింకింగ్ చేస్తుంటారు. వీటి వల్ల కిడ్నీలు చాలా త్వరగా డ్యామేజ్ అవుతాయి. ఇక నిద్రలేమి సమస్య కూడా కిడ్నీ డ్యామేజ్ కి దారి తీస్తుంది. సింపుల్ గా చెప్పాలంటే..ఇదో సైలెంట్ కిల్లర్. ఇక బీపీ, షుగర్ లాంటి వాటి కోసం మెడిసిన్ ఎక్కువ కాలం పాటు తీసుకోవడం వల్ల కూడా కిడ్నీలు దెబ్బ తినే ముప్పు ఉంటుంది. కిడ్నీలో రాళ్లు వస్తాయి. కిడ్నీలు పాడైపోయినప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని సరైన విధంగా, సరైన సమయానికి గుర్తిస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇందులో ముఖ్యంగా కనిపించే మొట్టమొదటి లక్షణం ఏంటంటే..తరచూ యూరిన్ రావడం. ఎక్కువ సార్లు మూత్రం రావడం కిడ్నీలు పాడైపోయాయనడానికి సంకేతం. ముఖ్యంగా రాత్రి పూట తరచూ యూరినేషన్ వస్తుంది. ఇక మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. అంతకు ముందు రోజులతో పోల్చి చూస్తే మూత్రం చాలా తక్కువ క్వాంటిటీలో వస్తుంది. ఇది కూడా కిడ్నీ డ్యామేజ్ కి సంకేతమే. మూత్రంలో ఎక్కువగా నురగ, మరీ పసుపు పచ్చగా రావడం, రక్తం కనిపించడం లాంటి లక్షణాలు కూడా కిడ్నీలు పాడైపోయాయి అనడానికి సంకేతాలే. కిడ్నీలు సరైన విధంగా పని చేయకపోతే శరీరంలో మలినాలు పేరుకుంటాయి. ఇవి బయటకు వెళ్లకపోతే ఎన్నో సమస్యలు వస్తాయి. ముఖ్యంగా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎప్పుడైతే మూత్ర పిండాలు సరిగ్గా పని చేయవో అప్పుడు బాడీలో టాక్సిన్స్ పెరుగుతాయి. ఇవి నేరుగా జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. తరచూ వాంతులు, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనబడతాయి. అంత కన్నా ముఖ్యంగా కనిపించే లక్షణం ఏంటంటే..మలబద్ధకం. ఒక్కసారి ఈ సమస్య మొదలైందంటే..అంత సులభంగా తగ్గదు. పైగా మలబద్ధకం కారణంగా ఇతరత్రా అనారోగ్యాలు కూడా తలెత్తుతాయి. ఇక మరో ముఖ్యమైన లక్షణం ఏంటంటే..ఎప్పుడైతే కిడ్నీలు సరిగ్గా పని చేయవో అప్పుడు బాడీలో ఉన్న అదనపు నీరు, ఉప్పు బయటకు వెళ్లడానికి వీలుండదు. సోడియం పెరిగే కొద్దీ అది కండరాల్లోకి చేరుకుంటుంది. ఎక్కువ రోజుల పాటు అలాగే నిల్వ ఉండడం వల్ల వాపులు వస్తాయి. ముఖ్యంగా చేతులు, కాళ్లలో ఈ వాపు కనిపించవచ్చు. ఉదయం పూట ఈ లక్షణం ఎక్కువగా కనబడుతుంది.

కిడ్నీలు పాడైపోయినప్పుడు కనిపించే మరో లక్షణం విపరీతమైన నీరసం. సాధారణంగా మూత్ర పిండాలు ఎరిత్రోపోయిటిన్ అనే హార్మోన్ ని ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేసేందుకు ఉపయోగపడే హార్మోన్. ఎప్పుడైతే కిడ్నీల పని తీరుపై ప్రభావం పడుతుందో అప్పుడు ఈ హార్మోన్ ఉత్పత్తి కాదు. ఫలితంగా..ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గిపోతుంది. ఇదే క్రమంగా అనీమియాకి దారి తీస్తుంది. అంటే..హిమోగ్లోబిన్ తగ్గిపోతుంది. ఎప్పుడైతే రక్తం తగ్గిపోతుందో అప్పుడు విపరీతంగా నీరసపడిపోతారు. చాలా మంది దీన్ని మామూలు నీరసంగానే చూస్తారు.

కానీ..ఇలా తరచూ నీరసంగా అనిపిస్తోంది అంటే తప్పనిసరిగా అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంటుంది. కిడ్నీలు పాడైపోయినప్పుడు వెన్ను నొప్పి కూడా వస్తుంది. కిడ్నీలో రాళ్లు రావడం, ఇన్ఫెక్షన్ , ఇన్ ఫ్లమేషన్ కారణంగా ఇలా విపరీతంగా నొప్పి వస్తుంది. మూత్రంలో కూడా మార్పు వస్తే అప్పుడు వైద్యుడిని సంప్రదించడం అవసరం.

## మంచిదని పసుపు నీరు తాగుతున్నారా..?



ఉదయం పూట పసుపు నీళ్లు తాగడం అనేది ఇటీవల కాలంలో బాగా పాపులర్‌గా మారింది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతుంటారు. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు పుష్కలంగా ఉంటాయి. అయితే దీని వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.జీర్ణ సమస్యలు: పసుపు నీరు జీర్ణక్రియకు సహాయపడుతుందని చెప్పినప్పటికీ ఎక్కువ మోతాదులో తీసుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. వికారం, కడుపు నొప్పి, యాసిడ్ రిఫ్లక్స్ లేదా విరేచనాలు వంటి సమస్యలు రావచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. రక్తం పలచబడటం: పసుపుకు రక్తాన్ని పలచబరిచే గుణం ఉంది. ఇది రక్తం గడ్డకట్టకుండా నిరోధిస్తుంది. దీంతో గాయాలైనప్పుడు రక్తం ఎక్కువగా పోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రక్తం పలచబడటానికి మందులు వాడేవారు.

## బెల్లం, బ్రౌన్ షుగర్..బెస్ట్ ఆప్షన్ ఏది





మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్న నేటి కాలంలో, ప్రజలు తమ ఆహారపు అలవాట్ల పట్ల మరింత శ్రద్ధ చూపుతున్నారు. శుద్ధి చేసిన తెల్ల చక్కెరను తగ్గించి, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలనే ధోరణి పెరుగుతోంది. ఈ ప్రత్యామ్నాయాలలో బెల్లం పొడి, బ్రౌన్ షుగర్ ప్రముఖమైనవి.రెండూ ఒకే విధంగా కనిపించినా, తీపిని అందించినా, వాటి తయారీ విధానం, పోషక విలువలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వేర్వేరుగా ఉంటాయి. ఈ తేడాలను అర్థం చేసుకోవడం ద్వారా సరైన ఎంపిక చేసుకోవచ్చు. బెల్లం పొడి.. చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారుచేసిన సహజ స్వీటెనర్. దీనిని రసాయనికంగా శుద్ధి చేయరు. కాబట్టి ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు అలాగే ఉంటాయి. దీనికి కొద్దిగా మట్టి రుచి ఉంటుంది. ఇది సాధారణంగా మన వంటకాలు, స్వీట్లు, టీలలో ఉపయోగిస్తారు. బ్రౌన్ షుగర్ అనేది తెల్ల చక్కెర, బెల్లం పాకంతో (మొలాసిస్) కలిపిన మిశ్రమం. మొలాసిస్ వల్ల దీనికి తేలికపాటి క్యారమెల్ రుచి వస్తుంది. ఇది తెల్ల చక్కెర కంటే తక్కువ శుద్ధి చేసినప్పటికీ.. బెల్లం పొడిలా ఎక్కువ పోషకాలు ఇందులో ఉండవు. బెల్లం పొడిలో తక్కువ మొత్తంలో ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. బ్రౌన్ షుగర్ ఎక్కువగా ఖాళీ కేలరీలను అందిస్తుంది. మొలాసిస్ నుండి చాలా తక్కువ ఖనిజాలు మాత్రమే లభిస్తాయి. తీపితో పాటు అదనపు పోషణ కావాలంటే బెల్లం పొడి మంచి ఎంపిక. బెల్లం పొడి గానీ, బ్రౌన్ షుగర్ గానీ బరువు తగ్గడానికి మ్యాజిక్ సొల్యూషన్ కాదు. రెండింటిలోనూ కేలరీలు అధికంగా ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవాలి. బ్రౌన్ షుగర్ తో పోల్చితే– బరువు తగ్గాలనుకునే వారికి ఇది కొద్దిగా బెటర్ ఆప్షన్ అన్నమాట. మీరు పోషకాలు ఎక్కువగా ఉండే సహజ స్వీటెనర్ కావాలంటే బెల్లం పొడిని ఎంచుకోండి.

## కలబంద జ్యూస్ తాగితే ఊహకందని ఉపయోగాలు..!



కలబంద జ్యూస్ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. ప్రతిరోజూ దీనిని తాగేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం కూడా తప్పనిసరి. వచ్చేది శీతాకాలం సీజనల్ వ్యాధులకు ఎక్కువ అవకాశం ఉంటుంది. అందుకే శీతాకాలంలో కలబంద రసం అనేక ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కలబందలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. ఈ రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో, చర్మాన్ని మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: కలబందలో కొవ్వులు, చక్కెరలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లు ఉంటాయి. దీని వినియోగం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీని రసంలో మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే భేదిమందు లక్షణాలు ఉన్నాయి. రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది: కలబంద మధుమేహ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. కలబంద రసం రక్తంలో చక్కెరను తగ్గించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కలబందలోని క్రియాశీల పదార్థాలు అధిక రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కలబంద రసం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. దీని రసంలో విటమిన్లు (సి, ఇ, బి), ఖనిజాలు (కాల్షియం, మెగ్నీషియం, జింక్) ఉంటాయి. ఇవి మొత్తం ఆరోగ్యానికి, రోగనిరోధక వ్యవస్థకు ముఖ్యమైనవి.

# 2040 నాటికి ఏఐ ద్వారా 40 శాతానికి ప్రపంచ వాణిజ్యం




2040 నాటికి కృత్రిమ మేధస్సు (ఏఐ) కారణంగా దేశాల మధ్య వాణిజ్య విలువ దాదాపు 40 శాతం పెరుగుతుందని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) తెలిపింది. ఉత్పాదకత పెరుగుదల, తక్కువ వాణిజ్య ఖర్చుల ద్వారా ఇది పెరిగేందుకు దోహదపడుతుందని బుధవారం విడుదల చేసిన ప్రపంచ వాణిజ్య నివేదిక-2025 ఎడిషన్‌లో పేర్కొంది.

అయితే, ఏఐ, వాణిజ్యం రెండూ వృద్ధికి దోహదపడాలంటే, డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి, శ్రామిక శక్తి నైపుణ్యాలలో పెట్టుబడులకు, సానుకూల పెట్టుబడుల వాతావరణం కొనసాగే విధానాలు అమలులో ఉండాలి అని నివేదిక అభిప్రాయపడింది. వాణిజ్య ఖర్చులను తగ్గించడానికి, ఉత్పాదకతను పెంచేందుకు ఏఐకి అపారమైన సామర్థ్యం ఉంది. అయితే, ఏఐ సాంకేతికతలకున్న యాక్సెస్, డిజిటల్ వాణిజ్యంలో చొచ్చుకుపోవడంలో వ్యత్యాసం అధికంగా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ న్గోజీ ఒకోంజో-ఇవేలా అన్నారు. నివేదిక ప్రకారం, 2040 నాటికి ఏఐ వాణిజ్యం, స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) గణనీయంగా పెరిగేందుకు అవకాశం ఉంది. తక్కువ, మధ్య, అధిక-ఆదాయ దేశాల మధ్య వివిధ స్థాయిలలో పాలసీలు, సాంకేతికత ఆధారంగా ప్రపంచ వాణిజ్యం 34-37 శాతం మేర పెరుగుతుందని అంచనా. తక్కువ, మధ్య-ఆదాయ ఆర్థిక వ్యవస్థలు అధిక-ఆదాయ ఆర్థిక వ్యవస్థలతో తమ డిజిటల్ మౌలిక సదుపాయాల అంతరాన్ని 50 శాతం తగ్గించుకుని, ఏఐని మరింత విస్తృతంగా వినియోగిస్తే, ఈ ఆర్థిక వ్యవస్థల(తక్కువ, మధ్య దేశాల) ఆదాయాలు వరుసగా 15 శాతం, 14 శాతం పెరుగుతాయని నివేదిక పేర్కొంది.


## యెస్ బ్యాంక్‌లో 13.18% వాటా విక్రయించిన ఎస్‌బీఐ




యెస్ బ్యాంక్‌లో 13.18% వాటాను జపాన్ సంస్థ సుమిటోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్ఎంబీసీ)కు విక్రయించడాన్ని పూర్తిచేసినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బుధవారం ప్రకటించింది. ఈ లావాదేవీ విలువ రూ. 8,888.97 కోట్లు. సుమిటోమో మిత్సుయ్ ఫైనాన్షియల్ గ్రూప్ (ఎస్ఎంఎఫ్‌జీ)కు చెందిన ఆర్థిక సేవల విభాగమైన ఎస్ఎంబీసీ నుంచి ఈ మొత్తాన్ని అందుకున్నట్లు ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఎస్‌బీఐ పేర్కొంది. యెస్‌బ్యాంకులో రూ. 688 కోట్ల విలువైన వాటాలను ఎస్ఎంబీసీకి ఫెడరల్ బ్యాంక్, బంధన్ బ్యాంక్ విక్రయించాయి. యెస్ బ్యాంక్‌లో 15.39 కోట్ల షేర్లను ఎస్ఎంబీసీకి రూ. 331 కోట్లకు బంధన్ బ్యాంక్ విక్రయించింది. దీంతో యెస్ బ్యాంక్‌లో బంధన్ బ్యాంక్ వాటా 0.7% నుంచి 0.21 శాతానికి తగ్గింది.

ఒక్కో షేరు రూ. 21.50 చొప్పున 16.62 కోట్ల యెస్ బ్యాంక్ షేర్లను రూ. 357 కోట్లకు ఫెడరల్ బ్యాంక్ విక్రయించింది. రూ. 176 లక్షల కోట్ల ఆస్తులు: భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న అగ్రగామి విదేశీ బ్యాంకుల్లో ఎస్ఎంఎఫ్‌జీ ఒకటి. జపాన్‌లో ఇది రెండో అతిపెద్ద బ్యాంకింగ్ గ్రూప్‌గా ఉంది. ఈ సంస్థ చేతిలో అంతర్జాతీయంగా 2 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ. 176 లక్షల కోట్ల) ఆస్తులు ఉన్నాయి. ఇప్పుడీ బ్యాంక్ చేతికి యెస్‌బ్యాంకులో 14% వరకు లభించింది. 2020లో పునర్వ్యవస్థీకరణ తర్వాత యెస్ బ్యాంక్‌లో అతిపెద్ద వాటాదారుగా ఎస్‌బీఐ మారింది. అనంతరం 2020 జులైలో యెస్ బ్యాంక్ ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌లో భాగంగా అదనపు షేర్లను ఎస్‌బీఐ కొనుగోలు చేసింది. తాజా వాటా విక్రయం తర్వాత కూడా యెస్ బ్యాంక్‌లో 10.8% వాటాను ఎస్‌బీఐ కలిగి ఉంది. భారత బ్యాంకింగ్ రంగంలో ఇదే అతిపెద్ద సీమాంతర పెట్టుబడి కావడం విశేషం. ఈ లావాదేవీకి రిజర్వ్ బ్యాంక్, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సహా అన్ని నియంత్రణ సంస్థల అనుమతులు లభించాయి.

## బ్యాంకులు, బీమా సంస్థల పెట్టుబడులను అనుమతించే దిశగా సెబీ




క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. నాన్-క్యాష్, నాన్-అగ్రికల్చర్ కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లలో బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పెన్షన్ ఫండ్స్ పెట్టుబడులను అనుమతించాలని యోచిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని చూస్తున్నట్టు బుధవారం సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. కాగా, నాన్-క్యాష్ సెటిల్డ్, నాన్-అగ్రికల్చరల్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్టుల్లో ట్రేడింగ్‌కు ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీవో)ను అనుమతించాలన్న ప్రతిపాదననూ పరిశీలిస్తున్నట్టు ఇక్కడ ఎంసీఎక్స్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన చెప్పారు. ఆర్థిక వ్యవస్థలో కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లు కీలకపాత్ర పోషిస్తాయన్న పాండే.. ప్రపంచ స్థాయిలో ధరలను అనుసరించే స్థాయి నుంచి ఆ ధరలను నిర్ణయించే స్థాయికి భారత్ ఎదగాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఇక డిసెంబర్‌కల్లా కాంప్లియెన్స్ రిపోర్టుల కోసం కామన్ రిపోర్టింగ్ మెకానిజంలో కమోడిటీ-స్పెసిఫిక్ బ్రోకర్లనూ సమ్మిళితం చేయనున్నట్టు పాండే ఈ సందర్భంగా తెలియజేశారు.

కాగా, నాన్-క్యాష్ సెటిల్డ్, నాన్-అగ్రికల్చరల్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్టుల్లో ట్రేడింగ్‌కు ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీవో)ను అనుమతించాలన్న ప్రతిపాదననూ పరిశీలిస్తున్నట్టు ఇక్కడ ఎంసీఎక్స్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన చెప్పారు.

## తక్షణ అవసరాలకు 'యూపీఐ క్రెడిట్ లైన్' సదుపాయం ప్రారంభించిన పేటీఎం




ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం తన కస్టమర్లకు ప్రత్యేక యూపీఐ క్రెడిట్ లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకుతో భాగస్వామ్యం ద్వారా 'పేటీఎం పోస్ట్‌పెయిడ్'ను ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు ఏదైనా అవసరానికి తక్షణ చెల్లింపులు చేయవచ్చు. 'ఇప్పుడు ఖర్చు చేయండి, వచ్చే నెలలో చెల్లించండి' అనే ట్యాగ్‌లైన్‌తో పేటీఎం పోస్ట్‌పెయిడ్ ఉపయోగించి వినియోగదారులు 30 రోజుల వరకు వడ్డీ లేని క్రెడిట్‌ను పొందవచ్చు.

ఇది రోజువారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది. వినియోగదారులు కేవైసీ పూర్తి చేసి, వారి యూపీఐ ఖాతాను సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో లింక్ చేసి, యూపీఐ పిన్‌ను సెటప్ చేయడం ద్వారా పేటీఎం యాప్ నుంచి నేరుగా పేటీఎం పోస్ట్‌పెయిడ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఈ డిజిటల్ క్రెడిట్ లైన్ రూ. 60,000 వరకు ప్రీ-అప్రూవ్డ్ క్రెడిట్ పొందుతారు. దీనికి నెలరోజుల పరిమితి ఉంటుంది. ఈ రుణాన్ని షాపింగ్, బిల్లుల చెల్లింపులు, రీఛార్జ్‌లు, బుకింగ్‌లు వంటి వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. వినియోగదారులకు 30 రోజుల వడ్డీ లేకుండా వాడుకుని, తిరిగి చెల్లించే సదుపాయం ఉంటుంది. ఖర్చు చేసిన మొత్తానికి మాత్రమే నామమాత్రపు ఛార్జీలు వర్తిస్తాయి. అయితే, ఈ క్రెడిట్ సదుపాయాన్ని ఉపయోగించి పర్సన్ టూ పర్సన్(పీ2పీ) లావాదేవీలు చేసే అవకాశం ఉండదు.

ఇది రోజువారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది. వినియోగదారులు కేవైసీ పూర్తి చేసి, వారి యూపీఐ ఖాతాను సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో లింక్ చేసి, యూపీఐ పిన్‌ను సెటప్ చేయడం ద్వారా పేటీఎం యాప్ నుంచి నేరుగా పేటీఎం పోస్ట్‌పెయిడ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఈ డిజిటల్ క్రెడిట్ లైన్ రూ. 60,000 వరకు ప్రీ-అప్రూవ్డ్ క్రెడిట్ పొందుతారు. దీనికి నెలరోజుల పరిమితి ఉంటుంది. ఈ రుణాన్ని షాపింగ్, బిల్లుల చెల్లింపులు, రీఛార్జ్‌లు, బుకింగ్‌లు వంటి వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. వినియోగదారులకు 30 రోజుల వడ్డీ లేకుండా వాడుకుని, తిరిగి చెల్లించే సదుపాయం ఉంటుంది. ఖర్చు చేసిన మొత్తానికి మాత్రమే నామమాత్రపు ఛార్జీలు వర్తిస్తాయి.

## 'బీమా సుగమ్' పోర్టల్‌ను ప్రారంభించిన ఐఆర్‌డీఏఐ




దేశీయ బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'బీమా సుగమ్' పోర్టల్‌ను ప్రారంభించినట్టు బుధవారం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతానికి ఇది పూర్తిగా అందుబాటులోకి రానప్పటికీ, ఈ సంవత్సరం డిసెంబర్‌లో ప్లాట్‌ఫామ్ మొదటి దశ లైవ్‌లోకి వస్తుందని సమాచారం. ఈ పోర్టల్ అందుబాటులోకి వస్తే అన్ని రకాల బీమా పాలసీలు ఒకే ప్లాట్‌ఫామ్‌లో లభిస్తాయి. వివిధ బీమా కంపెనీలు అందించే అన్ని పాలసీలను ఒక దగ్గరే చెక్ చేసుకుని, ఏది సరసమైన ధరకు లభిస్తుందో దాన్ని ఎంచుకునే వీలుంటుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో లభించే ఫీచర్లను దశల వారీగా అందుబాటులోకి తీసుకురానున్నారు. రానున్న రోజుల్లో ఐఆర్‌డీఏఐ బోర్డు ఆమోదించిన దానికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇతర భాగస్వామ్య సమ్మలు బీమా సుగమ్‌లో పాలసీలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ముఖ్యంగా ఈ ప్లాట్‌ఫామ్‌లో కస్టమర్లు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇన్సూరెన్స్ ఏజెంట్లు, మధ్యవర్తులు అందరికీ అవసరమైన అన్ని రకాల బీమా సేవలు లభిస్తాయి. జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నడిచే ఈ పోర్టల్ బీమా రంగంలో పారదర్శకత, సమగ్రతను పెంచేందుకు ఉపయోగపడుతుంది. ఈ ప్లాట్‌ఫామ్ నుంచి పాలసీ కావాలనుకునే వారు సులభంగా కొనుగోలు చేయవచ్చు. అంతేకాకుండా పాలసీ రెన్యూవల్, క్లెయిమ్ సెటిల్‌మెంట్ వంటి పనులను సులభంగా పూర్తి చేయవచు.

## జీఎస్టీ కోతలతో ప్రజల చేతుల్లో రూ. 2 లక్షల కోట్ల నగదు



వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణల ద్వారా ప్రజల చేతుల్లోకి రూ. 2 లక్షల కోట్లు చేరుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీనివల్ల ప్రజల చేతిలో ఎక్కువ నగదు ఉంటుందని, అది విచక్షణతో కూడిన ఖర్చుకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. బుధవారం విశాఖపట్నంలో జీఎస్టీ సంస్కరణలపై జరిగిన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. 99 శాతం వస్తువులు ఇప్పుడు 5 శాతం జీఎస్టీ శ్లాబు కిందకు వచ్చాయి, ఇది మధ్యతరగతి, పేదలకు ఎంతో ప్రయోజనం. దేశంలోని 140 కోట్ల మందికి వర్తించేలా అతిపెద్ద నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే చాలా రంగాలకు జీఎస్టీ ప్రయోజనాలు అందాయి. 4 శ్లాబులను రెండింటికి తగ్గించాం. 28 శాతం శ్లాబులో ఉన్న సిమెంట్ సహా 90 శాతం వస్తువులను 18 శాతానికి తీసుకొచ్చాం. వినియోగదారులపై పన్ను భారాన్ని తగ్గించడం, ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య లభ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 2018లో జీఎస్టీ ఆదాయం రూ. 7.19 లక్షల కోట్లు వచ్చాయి, అది 2025 నాటికి రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగిందని సీతారామన్ అన్నారు. పన్ను చెల్లింపుదారుల సంఖ్య 65 లక్షల నుంచి 1.51 కోట్లకు పెరిగిందన్నారు. ఆత్మనిర్భర భారత్‌కు ఈ జీఎస్టీ కొత్త సంస్కరణలు ఊతంగ మారుతాయని, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శానిటరీ న్యాప్‌కిన్స్‌పై కూడా పన్నును తొలగించాం. యూపీఏ ప్రభుత్వం 30 శాతం ఉన్న వస్తువులను 5 శాతం పరిధిలోకి తీసుకొచ్చామని, అయినా వారు తమనే విమర్శిస్తున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

## బెంజ్‌కు, హవాయి చెప్పులకు ఒకే పన్ను కుదరదు

ఇటీవల ప్రకటించిన కొత్త జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో 'ఒకే దేశం-ఒకే రేటు' అంశంపై మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ వైద్యమైనదని, అందరికీ ఒకే పన్ను రేటు అసాధ్యమని స్పష్టం చేశారు. సామాన్యులపై పన్నుల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో జీఎస్టీ వ్యవస్థలో తాజా సవరణలు తెచ్చినట్టు చెప్పారు. వన్ నేషన్-వన్ ట్యాక్స్ మంచి ఆలోచన అయినప్పటికీ, ఆచరణలో వీలుపడదు. దేశంలోని పౌరులందరూ ఒకే స్థాయిలో అభివృద్ధి కానప్పుడు ఒకే పన్ను విధానం అమలు చేయడం అన్యాయం అవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకటే పన్ను విధించడం సాధ్యమేనా? మనదేశ వైవిధ్యానికి అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులు కట్టగలవు, మిగిలిన రంగాలకు అధిక పన్నులు భారంగా మారుతాయి. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలిగితేనే ఒకే పన్ను విధానం సాధ్యపడుతుందని ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, నిర్మలా సీతారామన్ ఈ ఆలోచనను పూర్తిగా తోసిపుచ్చలేదు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సమంగా మారితే, అందరి ఆదాయాలు పెరిగినప్పుడు ఏకరీతి జీఎస్టీ రేటు ఆచరణలోకి రావొచ్చని అన్నారు. బహుశా మనదేశం పూర్తిగా అభివృద్ధి చెందినప్పుడు, అది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలను నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. గతంలో జీఎస్టీ వ్యవస్థను గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని హేళన చేశారు. వారే ఇప్పుడు పన్ను సంస్కరణల క్రెడిట్ కోరుకుంటున్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్రాలకే కాదు కేంద్రానికి కూడా కొంత ఆదాయ నష్టం ఉంటుంది. తమ ప్రభుత్వం పౌరుల అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆ తర్వాతే ఆదాయమని అన్నారు. ఈ క్రమంలో జీఎస్టీ 3.0 సంస్కరణలు కూడా ఉంటాయని నిర్మలా



సీతారామన్ సంకేతమిచ్చారు. 2017లో జీఎస్టీ 1.0 దేశవ్యాప్తంగా ఒకే దేశం-ఒకే పన్ను నినాదంతో వచ్చింది, తాజాగా జీఎస్టీ 2.0 పన్ను రేట్లను సరళతరం చేసే లక్ష్యంతో తెచ్చాం. భవిష్యత్తులో జీఎస్టీ 3.0 కూడా ఉండొచ్చని అన్నారు.

మనదేశ వైవిధ్యానికి అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులు కట్టగలవు, మిగిలిన రంగాలకు అధిక పన్నులు భారంగా మారుతాయి. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలిగితేనే ఒకే పన్ను విధానం సాధ్యపడుతుందని ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, నిర్మలా సీతారామన్ ఈ ఆలోచనను పూర్తిగా తోసిపుచ్చలేదు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సమంగా మారితే, అందరి ఆదాయాలు పెరిగినప్పుడు ఏకరీతి జీఎస్టీ రేటు ఆచరణలోకి రావొచ్చని అన్నారు. జీఎస్టీ 3.0లో జీఎస్టీ 2.0లో సాధించిన సరళమైన పన్ను నిర్వహణను కొనసాగిస్తూనే, దాన్ని మరింత మెరుగుపరిచేలా చేస్తామని తెలిపారు. మరో మాటలో చెప్పాలంటే.. జీఎస్టీ 3.0 స్థిరమైన, న్యాయబద్ధమైన, మరింత సులభమైన పన్ను వ్యవస్థ ఉండేలా చూస్తామన్నారు. గందరగోళం లేకుండా, చిన్న వ్యాపారులపై భారం పడకుండా పన్నులను సరళంగా ఉంచడమే దీని లక్ష్యమని స్పష్టం చేశారు.

## పెట్రోలియం రిజర్వుల్లోకి ఎంఇఐఎల్ ప్రవేశం

MEGHA ENGINEERING & INFRASTRUCTURES LIMITED

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) కొత్తగా వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వు (ఎస్‌పిఆర్)లోకి ప్రవేశించింది. ప్రయివేటు రంగంలోని ఓ కంపెనీ ఈ రంగంలో ప్రవేశించడం, భారీగా పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. కర్నాటకలోని పాదుర్‌లో రూ. 5,700 కోట్ల వ్యయంతో ఎస్‌పిఆర్ యూనిట్‌ను నిర్మించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎస్‌పిఆర్‌ను నిర్మించాలని నిర్దేశించుకుంది. ఇది భారతదేశం అత్యవసర ముడి చమురు నిల్వలకు గణనీయంగా దోహదపడుతుందని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం విశాఖపట్నం, మంగళూరు, పడూర్‌లో ఎస్‌పిఆర్‌లు ఉన్నాయి. వీటిల్లోని నిల్వలు ప్రస్తుతం దేశ అవసరాలను 8-9 రోజుల డిమాండ్‌ను తీర్చగలవు.

# ఇది వలస జీవుల గాథ



పౌరసత్వం అనేది సాధారణంగా ఒక వ్యక్తి నిర్దిష్ట భూభాగంలో నివసించడంతో అనుసంధానించబడింది. పౌరుడు సాధారణంగా ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసిస్తూ ఉంటాడని భావిస్తారు. కానీ అంతర్జాతీయంగా గానీ, దేశం లోపల గానీ సరిహద్దులు దాటి ప్రజలు వలస వెళ్లడం వల్ల పౌరసత్వం-భూభాగం మధ్య ఉన్న ఈ అనుసంధానం సడలిపోతోంది. దీనితో పౌరసత్వం పట్ల ఉన్న మౌలిక అవగాహనలో గందరగోళం ఏర్పడుతోంది. ప్రభుత్వాలు గానీ, రాజకీయ పార్టీలు గానీ దీనిని పూర్తిగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేవు. ఫలితంగా, ప్రపంచవ్యాప్తంగా ఇటీవల వలసదారులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మలిచేందుకు, భారీగా నిర్బంధ బహిష్కరణలకు పూనుకోవడం, ఓటర్ల జాబితాలను ప్రక్షాళన చేయడం వంటి ప్రక్రియలు ఊపందుకున్నాయి. భారతదేశంలో, ఎన్నికల కమిషన్ (ఇసిఐ) ఓటర్ల జాబితాలపై ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపడుతోంది.

ఈ ప్రక్రియను సవాల్ చెయ్యడంతో ఇసిఐ సుప్రీంకోర్టుకు ఇలా తెలిపింది: "వేగవంతమైన పట్టణీకరణ, విద్య, జీవనోపాధి తదితర అవసరాల కోసం ప్రజలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరచూ వలస వెళ్లడం ఇప్పుడు అత్యంత సాధారణంగా మారింది.

కొందరు ఓటర్లు ఒక చోట నమోదు చేసుకుని, తరువాత తమ పేర్లు అక్కడి ఓటర్ల జాబితా నుంచి తొలగించుకోకుండా మరోచోటకు మారి మళ్లీ అక్కడ నమోదు చేసుకుంటున్నారు. దీనివల్ల ఓటర్ల జాబితాలో పేర్లు పునరావృతం అయ్యే అవకాశాలు పెరిగాయి. అందువల్ల బీహార్‌తో ప్రారంభించిన ఎస్ఐఆర్ ను పాన్-ఇండియా స్థాయిలో నిర్వహించాల్సిన అవసరం ఉందని ఇసిఐ నిర్ణయించింది."

అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో, ఫెడరల్ ఎన్నికల చట్టాలను అమలు చేయడానికి పూర్తి ఓటరు జాబితాలు అవసరమని వాదిస్తూ న్యాయ శాఖ దేశంలోని 50 రాష్ట్రాల నుంచి ఓటరు నమోదు డేటాబేస్‌లను ఇవ్వాలని కోరింది. ఈ ఆదేశాలను అనేక రాష్ట్రాలు ప్రతిఘటించాయి. ఇదే సమయంలో, అమెరికా పౌరసత్వానికి సంబంధించిన పాస్‌పోర్ట్ లేదా జనన సర్టిఫికెట్ వంటి పత్రాల ఆధారాలు తప్పనిసరి చేసేలా ఫెడరల్ ఎన్నికల విధానాలను మార్చాలని ట్రంప్ ఒక విస్తృత కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. దీని మూలంగా ఎన్నికల సమగ్రత, విశ్వసనీయత బలపడుతుందని అనుకూలురు వాదిస్తుండగా, విమర్శకులు మాత్రం రాష్ట్రాల స్వయంప్రతిపత్తి దెబ్బ తింటుందని, ఓటర్ల హక్కులు పరిమితం అవుతాయని హెచ్చరిస్తున్నారు. అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తున్న విదేశీయులు (పౌరులు కానివారు) సుమారు 2.2-2.4 కోట్ల మంది ఉన్నారు. అక్రమ వలసదారుల సంఖ్య అంచనాల ప్రకారం మిలియన్లలో ఉంది. భారత్, అమెరికా రెండింటిలోనూ 'విదేశీ ఓటర్లు' రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారనే భావన బలంగా ప్రచారంలో పెట్టారు.

పెరుగుతున్న వలసలు: ప్రపంచ జనాభాలో అంతర్జాతీయ వలసదారుల శాతం దశాబ్దాలుగా పెద్దగా మారకపోయినా, వారి సంఖ్య మాత్రం వేగంగా పెరిగింది. 1960 నుంచి వలసదారుల శాతం సుమారు ఒక శాతం పాయింట్ మాత్రమే పెరిగిందని అంచనాలు చెబుతున్నాయి. కానీ స్వదేశం వెలుపల నివసించే వారి సంఖ్య 1990లో సుమారు 15.4 కోట్ల నుంచి 2024 మధ్య నాటికి 30 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం మూడు దశాబ్దాల్లో దాదాపు రెండింతలు, మొత్తం ప్రపంచ జనాభా వృద్ధి కంటే వేగంగా పెరిగింది.పాశ్చాత్య దేశాల్లో స్థిరపడిన విదేశీయుల సంతానం వాటా పెరగడంతో స్థానికతవాదం పెరుగుతోంది. అమెరికా జనాభాలో విదేశాల్లో పుట్టినవారు సుమారు 14-15 శాతం ఉండగా, 2010లో ఇది సుమారు 13 శాతం మాత్రమే. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఈ మార్పు మరింత గణనీయంగా ఉంది.

2001లో సుమారు 8 శాతంగా ఉన్న విదేశాల్లో జన్మించిన వారి వాటా 2021 నాటికి దాదాపు 16 శాతానికి పెరిగింది. పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటైన కెనడాలో ఈ శాతం సుమారు 22 శాతంగా ఉ ంది. ఆస్ట్రేలియాలో అయితే దాదాపు 31-32 శాతం జనాభా విదేశాల్లో పుట్టినవారే. 2025 నాటికి అభివృద్ధి చెందిన దేశాల్లో ఓటర్లకు ఎదురయ్యే ముఖ్యమైన మూడు అంశాల్లో వలస ఒకటిగా ఉంటుంది, అయితే దాని తీవ్రత కొంత తగ్గింది.

ప్రభుత్వాలు ప్రజల వలసలను నియంత్రించాలని భావిస్తున్నాయి. భారత్ 'మానవ వనరులను ఎగుమతి చేయాలని' (అంటే ఉద్యోగాల కోసం మరింత మందిని విదేశాలకు పంపాలని) ఆశిస్తోంది. యువ కార్మికుల సేవలు అవసరమైన ధనిక దేశాలు, వారు అక్కడే ఉండి పౌరసత్వం పొందకుండానే, కొన్నేళ్ల తర్వాత తిరిగి వెళ్లిపోవాలని కోరుకుంటున్నాయి. తిరిగి వచ్చే వలసదారులు కొత్త సామాజిక, రాజకీయ దృక్పథాలను తీసుకు వస్తారు. ఆతిథ్య దేశాల్లో వారు

రాజకీయ హక్కులు లేని కార్మిక వర్గంగా, అమెరికా లోని హెచ్-1బి వీసా కార్మికుల మాదిరిగా, మారతారు. అయితే వారికి సమీప భవిష్యత్తులో పౌరసత్వం పొందే మార్గం ఉంటుంది. గల్ఫ్ సహకార మండలి (జిసిసి) దేశాలు, సింగపూర్‌లు కూడా రాజకీయ అస్థిత్వం లేని కార్మిక వర్గాన్ని సృష్టించాయి. అభివృద్ధి చెందిన దేశాలు కూడా తాత్కాలిక కార్మికుల విషయంలో ఇదే దిశగా ఆలోచిస్తున్నాయి. సుమారు 3.54 కోట్ల మంది ఓవర్సీస్ ఇండియన్లు ఉన్నారు. వారిలో 1.58 కోట్ల మంది భారత పౌరులు,

1.96 కోట్ల మంది భారతీయ మూలాలు ఉన్న వారు. 2010లో చేసిన ప్రజా ప్రతినిధ్య (సవరణ) చట్టం ప్రకారం, విదేశాల్లో నివసిస్తున్న భారత పౌరులు తమ పాస్ పోర్ట్‌లో పేర్కొన్న భారత నివాస చిరునామా దగ్గర ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. అయితే, వారు విదేశాల నుంచే ఓటు వేయడానికి అనుమతించాలంటూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ విచారణలో ఉంది. 2010 సవరణ ఒకవైపు ఓటు హక్కు ఇచ్చి, మరోవైపు దాన్ని వినియోగించడానికి భారతదేశంలో భౌతికంగా హాజరు కావాలని షరతు విధించడం ద్వారా ఎన్నారైలను అన్యాయానికి గురి చేస్తోందని పిటిషనర్ వాదిస్తున్నారు.

వలసలు, విధానాలు: భారత ప్రభుత్వ విధానాలు గ్రామాల నుంచి పట్టణాలకు, అలాగే కాశ్మీర్ వంటి నిర్దిష్ట ప్రాంతాలకు వలసలను ప్రోత్సహించాయి. 2020లో జమ్ము-కాశ్మీర్‌లో డొమిసైల్ నిబంధనలను సడలించి, 10 సంవత్సరాలు పోస్టింగ్ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, 15 సంవత్సరాలు నివసించిన వారు,

ఏడేళ్లు చదివిన విద్యార్థులు వంటి స్థానికేతరులకు డొమిసైల్ హోదా కల్పించారు. తద్వారా వారికి ఉద్యోగాలు పొందే హక్కు, ఆస్తులు కొనుగోలు చేసుకునే హక్కులు లభించాయి. ఇది స్థానిక జనాభా పొందికను మార్చే ప్రయత్నమని విమర్శకులు వాదిస్తుండగా, ప్రభుత్వం అభివృద్ధి, సమగ్రత కోసమేనని చెబుతోంది.

దేశ సరిహద్దుల లోపల కూడా అంతర్గత సరిహద్దులు ఉన్నాయి. వాటిని దాటి వలసలు రాజకీయ, పాలనాపరమైన ప్రభావాలను చూపుతాయి. డొమిసైల్ చట్టాలు అనేక విద్యా, ఉద్యోగ అవకాశాలను ఆ రాష్ట్రం లేదా ప్రాంతానికి చెందిన వారికే పరిమితం చేస్తాయి. దేశంలో సాగుతున్న అంతర్గత వలసల కీలక ప్రభావం ఓటు హక్కుపై ఉంటుంది. ఓటు హక్కు సాధారణంగా ఒక పౌరుడు నివసించే పోలింగ్ బూత్‌కు అనుసంధానించబడింది. ఎస్ఐఆర్ అనేది ఎవరు ఓటు వేయగలరు అనే నిర్ణయం మాత్రమే కాదు. మరింత ముఖ్య ంగా, ఎక్కడ ఓటు వేయగలరనే ప్రశ్నకు కూడా సమాధానం. వలసలను స్వీకరించే మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఓటు వేయడం, వలసలను పంపించే బీహార్ వంటి రాష్ట్రంలో ఓటు వేయడంలా కాకుండా జాతీయ రాజకీయా లపై భిన్న ప్రభావాలను చూపుతుంది. జనాభా కూర్పులో మార్పులు రాజకీయాలను ప్రభావి తం చేస్తాయి. ముంబైలో ఇప్పుడు మరాఠీ మాట్లాడేవారు 40 శాతం కన్నా తక్కువగా ఉండగా, హిందీ మాట్లాడేవారు సుమారు 30 శాతం ఉన్నారు. శివసేన స్థానిక అస్థిత్వ రాజకీయాలు బలహీన పడ్డాయి. ఇప్పుడు రాజకీయ పార్టీలు తరచుగా హిందీ మాట్లాడే అభ్యర్థులను ఎన్నికల్లో నిలబెడుతున్నాయి. 2001లో భారత జనా భాలో 31 శాతం మంది వలసదారులు కాగా, 2011 నాటికి ఇది 38 శాతానికి పెరిగింది. వీరిలో మూడింట రెండు వంతులు మహిళలే. వీరి విషయంలో వివాహం ప్రధాన కారణంగా ఉన్నది. మిగిలిన మూడవ వంతు పురుషులు ప్రధానంగా ఆర్థిక కారణాల వల్ల దూరప్రాంతాలకు వలస వెళ్తారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత జరగనున్న 2027 జనగణన ఈ విస్తృత కదలికల పరిమాణాన్ని పట్టుకోనుంది.

వలస వెళ్లే ప్రజలు తమ దృక్పథాలు, విలువలు, కథలు, విశ్వాసాలను కూడా తీసుకువెళ్తారు. వైట్‌హౌస్ ఇప్పుడు దీపావళిని జరుపుకుంటోంది. ఇది 2003లో ప్రారంభమైన ఆచారం.

వలసల ద్వారానే వేద సంప్రదాయాలు ఆర్యావర్త ప్రాంతం నుంచి తూర్పు, ద్వీపకల్ప ప్రాంతాలకు విస్తరించి, అక్కడ అప్పటికే వున్న కథలతో కలిసి, తరువాత హిందూయిజం అని పిలవబడిన సాంస్కృతిక విశ్వాన్ని విస్తరించా యి. భాషలు కూడా వలసలతో పాటు కదులుతాయి. చరిత్రలో సాధారణం గా మహిళల కంటే పురుషులే ఎక్కువగా వలస వెళ్లారు. వలస వచ్చిన పురుషులు స్థానిక మహిళలను వివాహం చేసుకున్నారు. నేడు మనం మాట్లాడే భాషల్లో ఈ చరిత్ర ప్రతిబింబిస్తుంది అని పెగ్గీ మోహన్ తన ఫాదర్ టంగ్, మదర్‌ల్యాండ్‌లో వాదిస్తారు.

జన్మత: పౌరసత్వం: వలసల పెరుగుదల ప్రశ్నించడానికి వీలు లేని జన్మత: పౌరసత్వం అన్న భావనకే సవాలు విసురుతోంది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం అమెరికాలో పుట్టిన ప్రతి ఒక్కరికీ పౌరసత్వం ఉ ంటుందనే దీర్ఘకాలిక విధానాన్ని ట్రంప్ పాలనా యంత్రాంగం సవరించా లని ప్రయత్నిస్తోం ది. బిడ్డలను కనడం కోసం ఇటీవలి వరకు సుమారు 30 వేల మంది ప్రతి సంవత్సరం అమెరికాకు ప్రయాణించేవారు.



## ఈ రెండు గ్రామాలు సేమ్ టు సేమ్

**కోరుట్ల,తెలంగాణ దిశ :**ఆ రెండు గ్రామాలు కవలల్లాగా ఒకేలా కనిపిస్తాయి. వీధుల నుంచి విగ్రహాల దాకా, భౌగోళికంగా చూసినా.. నిర్మాణాల పరంగా చూసినా దాదాపుగా ఒకేలా ఉంటాయి. ఆ రెండు ఊళ్లలో ఏ ఊళ్లోకి అడుగుపెట్టినా కొత్తవారు ఆశ్చర్యపోవడం ఖాయం.. అవే కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలంలోని గుంలాపూర్, వెంకటాపూర్ గ్రామాలు. జగిత్యాల-నిజామాబాద్ జాతీయ రహదారికి ఇరువైపులా ఉండే ఈ గ్రామాల మధ్య ఉన్న ఈ సారూప్యతలు అటుగా వెళ్లే వారిని ఆకట్టుకుంటున్నాయి. గుంలాపూర్ లో అడుగుపెట్టే వారికి అంబేద్కర్ విగ్రహం స్వాగతం పలుకుతుంది. కాస్త ముందుకు వెళితే పంచాయతీ ఆఫీసు, చెరువు, దాని ఒడ్డున ప్రభుత్వ పాఠశాల ఉన్నాయి. ఇదేవిధంగా వెంకటాపూర్ గ్రామంలోకి ప్రవేశించాక మహా త్మా గాంధీ విగ్రహం స్వాగతిస్తుంది. ఎడమ వైపు పంచాయతీ ఆఫీసు, దాని వెనకనున్న కాలనీ మీదుగా వెళ్తే చెరువు, దాని ఒడ్డున ప్రభుత్వ పాఠశాల ఉన్నాయి. రెండు గ్రామాల్లోనూ శివార్లలో రెండు గుట్టలు, వాటిపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు కనిపిస్తాయి. గుంలాపూర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏటా ఫిబ్రవరిలో భీష్మ ఏకాదశి సందర్భంగా వారం రోజులు ఉత్సవాలు జరుగుతాయి. వెంకటాపూర్ లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏటా కార్తికమాసంలో వారం రోజుల పాటు శ్రీవారి బ్ర హ్మోత్సవాలు జరుగుతాయి. రెండేళ్ల కిందట వెంకటాపూర్ లో గ్రామ యువకులు ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా.. తాజాగా గుంలాపూర్ యువకులు కూడా తమ గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

# మెట్రో టేకోవర్ ప్లాన్ సిద్ధం!



**హైద్రాబాద్,తెలంగాణ దిశ :**హైదరాబాద్ వాసుల జీవననాడి, ప్రతి రోజూ లక్షల మందిని గమ్య స్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో రైలు చరిత్రలో ఒక భారీ మార్పు చోటు చేసుకోబోతోంది. ఇప్పటి వరకు పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ పద్ధిలో ఎల్ అండ్ టీ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి స్థాయిలో తన ఆధీనంలోకి తీసుకోవాలని సంచలన నిర్ణయం తీసుకుంది. కేవలం నిర్ణయం తీసుకోవడమే కాకుండా, ఈ ప్రక్రియను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలని గడువు విధించుకోవడం ఇప్పుడు నగరంలో హాట్‌టాపిక్‌గా మారింది. మెట్రో రైలు టేకోవర్ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావిస్తున్న ప్రభుత్వం దాన్ని మార్చి 31 నాటికి పూర్తి చేయాలని చూస్తోంది. ఈ భారీ బదిలీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఇప్పటికే కార్యదర్శులు స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఇటీవల ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి, ప్రాజెక్టు బదిలీలో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై లోతుగా చర్చించింది. ప్రభుత్వం లక్ష్యం స్పష్టంగా ఉంది. ఏప్రిల్1 నాటికి మెట్రో రైలు కార్యకలాపాలు ప్రభుత్వ పర్యవేక్షణలోకి వచ్చేలా సర్వ సిద్ధం చేయడం. ఆర్థిక, న్యాయ చిక్కులు లేకుండా ఐడీబీఐ కసరత్తు: వేల కోట్ల రూపాయల ప్రాజెక్టును ఒక ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వం తీసుకోవడం అనేది సామాన్యమైన విషయం కాదు.

ఇందులో అనేక ఆర్థిక, న్యాయపరమైన మెలికలు ఉంటాయి. వీటికి పరిష్కరించడానికి ప్రభుత్వం ఐడీబీఐ సంస్థను ఫైనాన్స్, లీగల్ అడ్వైజర్‌గా నియమించింది. సమాచారం ప్రకారం ఐడీపీఐ సంస్థ ఇప్పటికే సమగ్రమైన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. ఎల్ అండ్ టీ సంస్థకు ప్రభుత్వం ఎంత మొత్తం చెల్లించాలి, బకాయిల పరిస్థితి ఏంటీ, ఒప్పంద పత్రాల్లోని నిబంధనలు ఎలా ఉన్నాయి అనే అంశాలై ఈ నివేదికలో స్పష్టత ఇచ్చినట్టు తెలుస్తోంది.

ఈ రిపోర్టు ఆధారంగానే హెచ్ఎంఆర్ఎల్, ఎల్ అండ్ టీ ప్రతినిధులు అంతిమ ఒప్పందాలపై సంతకాలు చేయనున్నారు. టెక్నికల్ కన్సల్టెంట్ నియామకం: ఇంజనీరింగ్‌అద్భుతంపై ఆడిట్ మెట్రో అనేది కేవలం రవాణా వ్యవస్థ మాత్రమే కాదు, అది ఒక సంక్లిష్టమైన సాంకేతిక వ్యవస్థ.నిర్మాణం నుంచి ఆపరేషన్స్ వరకు ప్రతి అడుగులోనూ సాంకేతి కత కీలకం అందుకే మెట్రో ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, ప్రస్తుత నిర్వహణ తీరు, రైళ్ల ఆపరేషన్స్ వంటి కీలక అంశాలను అంచనా వేయడానికి ప్రభుత్వం క టెక్నికల్ కన్సల్టెంట్‌ను నియమించలని నిర్ణయించింది. ఈ నియామక ప్రక్రియ మరో వారం రోజుల్లో పూర్తికానుంది. ఈ కన్సల్టెంట్ ఇచ్చే సాంకేతిక నివేదిక, ఐడీబీఐ ఇచ్చిన ఆర్థిక నివేదికతో కలిపి మెట్రో టేకోవర్ ప్రక్రియకు ఒక పూర్తి స్థాయి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తుంది. ప్రజలకు కలిగే ప్రయోజనం ఏంటీ? ప్రభుత్వ నిర్ణయం వెనుక లోతైన వ్యూహం కనిపిస్తోంది.

మెట్రో పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి వస్తే టికెట్ ధరల నియంత్రణ, మెట్రో రెండో దశ విస్తరణ పనుల్లో వేగం,ఇతర ప్రజా రవాణా వ్యవస్థల తో మెట్రోను అనుసంధానించడం సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సెకండ్ ఫేజ్ పై పెండింగ్ : దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం మోడల్‌లో నిర్మించిన హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలంటే సుమారు రూ.15,000 కోట్ల నుంచి రూ.18,000 కోట్ల వరకు నిధులు అవసరమని అంచనా. ప్రాజెక్టు అప్పులు, ఎల్ అండ్ టీ పెట్టుబడి, ఇతర నిర్వహణ ఖర్చులను లెక్కగడితే ఈ మొత్తం భారీగా ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌పై ఒత్తిడి ఉన్న సమయంలో , కేంద్ర ప్రభుత్వ సహాయం కోరాలా లేక విదేశీ రుణ సంస్థల ద్వారా నిధులు సమీకరిం చాలా అనే అంశంపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ చేతుల్లోకి వస్తే, రెండో దశ విస్తరణ పనులు మరింత వేగవంతం అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. విమానాశ్రయ మార్గం, పాతబస్తీ మెట్రో వంటి కీలక మార్గాల్లో నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వానికి సులభతరం అవుతుంది. ప్రైవేట్ భాగస్వామి నిబంధనల అడ్డంకులు లేకుండా, ప్రభుత్వం సొంతంగా నిధులు కేటాయించి నగరం నలుమూలలా మెట్రోను విస్తరించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ మెట్రో స్వాధీనం అనేది కేవలం ఒక వ్యాపార లావాదేవీ మాత్రమే కాదు, ఇది నగర ప్రజా రవాణా ముఖచిత్రాన్ని మార్చే అతిపెద్ద నిర్ణయం. ఎల్ అండ్ టీ నుంచి వాటాల బదిలీకి సంబంధించి ప్రస్తుతం చర్చలు తుది దశలో ఉన్నాయి. ప్రభుత్వం క్లారిటీ ఇస్తే, రాబోయే కొద్ది నెలల్లోనే హైదరాబాద్ మెట్రో పూర్తి స్థాయిలో ప్రభుత్వ సంస్థగా రూపాంతరం చెందనుంది. ఆ తర్వాతే మెట్రో విస్తరణ గురించి అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది

# తగ్గేదేలే అంటున్న బంగారం వెండి ధరలు..

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** వెండి, బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. వెండి ధరల గురించి చెప్పనక్కరలేదు.. తారాస్థాయిలో రేటు పలుకుతోంది. కిలో వెండి ధర ఏకంగా రూ.5 వేలకు పెరిగి ఆల్ టైమ్ రికార్డు రూ.2,31,000 కు చేరింది. వెండి దూకుడు చూస్తుంటే వచ్చే ఏడాది జనవరిలోనే రూ.2,50,000 వేలు పలికినా ఆశ్చర్యపడనక్కరలేదు అంటున్నారు నిపుణులు. అలాగే రానున్న రోజుల్లో బంగారం కొనాలి అంటే సామాన్య మానవుడు కొనే పరిస్థితి నెలకొనలేదు. ఫిబ్రవరిలో పెళ్లిళ్లు ఉండడంతో సామాన్య మానవులు ధరలను చూసి లబోదిబో , వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్సైట్ ప్రకారం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,40,400కు చేరుకుంది. కేవలం గంటల వ్యవధిలోనే బంగారం ధరలు దూకుడు మీదున్నాయి. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ. వేల ధరమేర పెరిగి రూ.1,31,000కు చేరుకుంది. కొన్ని రోజులుగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న వెండి ధర గురువారం కూడా అదే ట్రెండ్ను కొనసాగిస్తోంది. ఏకంగా రూ. 5 వేల మేర పెరిగి రూ.2,19,000కు చేరుకుంది. అంతర్జాతీయంగా కూడా పసిడి, వెండి ధరలు చుక్కలను అంటాయి. 24 క్యారెట్ల ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 4,383 డాలర్లను తాకింది. అక్టోబర్లో నమోదైన జీవితకాల గరిష్ఠం కంటే 1.5 శాతం మేర పెరిగింది. ఔన్స్ వెండి ధర కూడా 3.4 శాతం మేర పెరిగి 70 డాలర్లకు చేరువైంది. ఫెడ్ రేట్లో కోతపై పెరిగిన అంచనాలతో బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయని నిపుణులు చెబుతున్నారు. . ఇదే డిసెంబర్ 24వ తేదీన వెండి కిలో ధర రూ.2,10,000ఉండటం గమనార్హం. పసిడి కూడా ఏమాత్రం తగ్గకుండా పరుగు లంకించుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,40,400కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1000 పెరిగి రూ.1,30,000లకు చేరింది. పసిడి ధరలు కూడా మరింత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. బంగారం ధర ఇలాగే ఉంటే సామాన్యులు మాత్రం బంగారం దిక్కు చూడకుండా రోల్డ్ గోల్డ్ వేసుకునే పరిస్థితి నెలకొంది అని సామాన్యులు తెలుపుతున్నారు. రానున్న ఫిబ్రవరి పెళ్లిళ్ల సీజన్లో బంగారం ధర ఎంతవరకు పరుగెడుతుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.



# సోషల్ మీడియా వారియర్స్ ఆర్తనాదాలు

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** వైసీపీ కార్యకర్తలు సాయం కోసం అల్లాడిపోతున్నారు. వైసీపీ కోసం విదేశాల్లోఉన్నా కెరీర్ ను నిర్లక్ష్యం చేసి మరీ పార్టీ కోసం పని చేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ కు గురైతే కనీసం పార్టీ నుంచి పట్టించుకునేవారు లేకపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవలి కాలంలో ఇలాంటి వారు పెరిగిపోతున్నారు. కానీ పార్టీ నుంచి మాత్రం సాయం అందకపోవడంతో వారిని ఆందోళనకు గురి చేస్తోంది.చదువు కోసమో.. ఉద్యోగం కోసమో అమెరికాకు వెళ్లిన కృష్ణారెడ్డి అనే వైసీపీ కార్యకర్త.. అక్కడి నుంచి సోషల్ మీడియా వారియర్ గా పని చేస్తూంటారు.

కూటమి నేతలను ట్రోల్ చేయడం, అసభ్యంగా పోస్టులుపెట్టడం వంటివి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు కామన్ కాబట్టి విదేశాల్లో ఉన్నా అవన్నీ చేస్తూంటాడు. అయితే హఠాత్తుగా అతను బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు.

ఆయన ఆరోగ్యం ప్రస్తుతం విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు.డల్లాస్‌లో జరిగిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణ రాజు కృష్ణారెడ్డికి వైద్య సాయం కోసం వెయ్యి డాలర్లు ఇచ్చారు. ఆయన వ్యక్తిగతంగా సాయం చేశారు. కృష్ణారెడ్డి వైద్య ఖర్చుల భారం భారీగా ఉండటంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు 'ఉనీఈబీనిటఓవ' ద్వారా విరాళాలు సేకరిస్తున్నారు. రెండున్నర లక్షల డాలర్లు సాయంకావాలని కోరుతున్నారు. కొంత మంది స్పందిస్తున్నారు. కానీ పార్టీ పరమైన సాయం ఇంకా ప్రకటన రాలేదు.

సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పార్టీ కోసం పనిచేసిన కృష్ణారెడ్డికి సహాయం చేయాలని ఆయన కుటుంబసభ్యులు ఎన్ఆర్ఐ వైసీపీ శ్రేణులు, అభిమానులను కోరుతున్నారు.అమెరికాలోనే కాదు.. ఏపీలోనూ వైసీపీ కార్యకర్తలు ఇలాంటి కష్టాల్లో పడితే పట్టించుకునేవారు లేకుండా పోయింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు శ్యామ్ కలకడ అనే సోషల్ మీడియా వారియర్ ను అలాగే వదిలేయడంతో ఆయన చనిపోయారు. ఇప్పుడు విపక్షంలో ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. చివరికి ఎవరికి వారు లోకేష్ సాయం కోరుతూ ట్వీట్లు పెట్టి కొంత మంది సాయం పొంది ప్రాణాలు కాపాడుకున్నారు. కానీ వైసీపీ నుంచి మాత్రం ఎలాంటి మద్దతూ లభించడం లేదు. ఇది వారి క్యాడర్ ను బాధిస్తోంది.

# గొల్లపూడిలో శాటిలైట్ రైల్వేస్టేషన్..

**విజయవాడ,తెలంగాణ దిశ :** గొల్లపూడిలో కొత్త శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమం త్రిని కోరారు. దీనివల్ల విజయవాడ స్టేషన్‌పై భారం తగ్గుతుందని, అమరావతి కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు. అలాగే, కొండపల్లి రైల్వే స్టేషన్ వద్ద నీటి సమస్యను పరిష్కరించి, రైళ్ల రాకపోకలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై రైల్వే మంత్రి నిర్ణయం కీలకం కానుంది.ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా శాటిలైట్ రైల్వే స్టేషన్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. గొల్లపూడి సమీపంలో శాటిలైట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు.. వినతిపత్రం సమర్పించారు. గొల్లపూడిలో శాటిలైట్/హాల్ట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తే విజయవాడ రైల్వేస్టేషన్ పై భారం తగ్గుతుం దని ఎంపీలు వివరించారు. ఈ శాటిలైట్ స్టేషన్ ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం బల్బ్‌లైన్స్ చుట్టూ ఖాళీ స్థలాలున్నాయని, వాటిని రైల్వే అవసరాలకు సులభంగా సేకరించవచ్చని రైల్వేమంత్రికి వివరించారు. ఈ ప్రాంతం కొత్త రైలు, వాయుమార్గాలతో అనుసంధా నం కానుందని.. అమరావతి రైల్వేలైన్ నిర్మాణం కూడా జరుగుతోంద న్నారు. ఈ ప్రాంతం విజయవాడ నగరానికి అన్ని సౌకర్యాలకు సెంటర్‌గా ఉంది కాబట్టి, గొల్లపూడిలో హాల్ట్/శాటిలైట్ స్టేషన్ నిర్మించా లన్నారు.అలాగే అంతేకాదు కొండపల్లి రైల్వేస్టేషన్ దగ్గర నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుంచి కృష్ణా మిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్‌పై నీరు చేరకుండా నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఎంపీలు కోరారు. ఈ రెండు సమస్యల పరిష్కారం వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుండి విజయవాడలోని కృష్ణా మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్‌పై మురుగునీరు, వర్షపునీరు నిలిచిపోవడం వల్ల రైళ్ల రాకపోకలకు భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారు వివరించారు. చిన్నపాటి వర్షం వచ్చినా ఇక్కడ నీరు నిలిచిపోతోందని, దీనివల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రికి తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించడానికి, ట్రాక్ పక్కన డ్రైనేజీ కాలువలు, కల్వర్టులు నిర్మించి వర్షపునీరు సులభంగా వెళ్లిపోయేలా చూడాలని వారు కోరారు. ఇందుకోసం వెంటనే నిధులు కేటాయించి, పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల వల్ల రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ప్రయాణికుల భద్రత కూడా మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మరి ఎంపీల ప్రతిపాదనలపై రైల్వే మంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.'కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణ మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్ వెంట మురుగునీరు, వర్షపు నీరు నిల్వ అవుతున్న సమస్యలను కూడా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి గారికి వివరించాను. వర్షాకాలంలోనే కాకుండా సాధారణ వర్షపాతం సమయంలో కూడా శాస్త్రీయంగా రూపొందించిన డ్రైనేజ్ నెట్వర్క్, క్రాస్ డ్రైనేజ్ నిర్మాణాలు, కాలువలు అనుసంధానం లేకపోవడం వల్ల ట్రాక్ వెంట మురుగు నీరు నిల్వవుంటుందని తెలియజేశాను.. ఈ నీటి నిల్వల వల్ల స్థానిక నివాసితులు, పరిశ్రమలు ముఖ్యంగా కృష్ణ మిల్క్ యూనియన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపాను. ఈ ప్రతిపాదనకు అమల్లోకి వస్తే విజయవాడ నగరంలో రైల్వే రవాణా మరింత సవ్యంగా మారడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, రైల్వే భద్రత, పరిశ్రమలు, స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆశభావం వ్యక్తం చేశాను.. ఈ ప్రతిపాదనలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారు సానుకూలంగా స్పందించారు' అంటూ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

## ఎడ్యూసిటీకి 1000 కోట్ల

# భూమి విరాళం

**విజయనగరం,తెలంగాణ దిశ :** విశాఖపట్నం – విజయనగరం సరిహద్దుల్లో ఏవియేషన్ ఎడ్యు సిటీ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఇటీవలే ఒప్పందం కుదిరింది. జీఎంఆర్ గ్రూప్ – మాన్సాస్ ట్రస్టు ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు చేయనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టు కోసం మాన్సాస్ ట్రస్టు తరుఫున రూ.1000 కోట్లు విలువైన 136.63 ఎకరాల భూమిని దానంగా ఇచ్చేందుకు పూసపాటి వంశీయులు అంగీకరించారు. ఈ ప్రాజెక్టుకు తమ వంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పేట్టాలని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరుతున్నారు.పూసపాటి వంశీయులు మరోసారి తమ పెద్ద మనసు చాటుకున్నారు. భావితరాల భవిష్యత్ కోసం సుమారు రూ.1000 కోట్లు విలువైన భూమిని దానంగా అందించారు. విశాఖపట్నం – విజయనగరం సరిహద్దుల్లోఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీనిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సంకల్పించిన సంగతి తెలిసిందే. జీఎంఆర్ గ్రూప్. మాన్సాస్ ట్రస్టు ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. ఇటీవలే మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్ – మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్టుకు ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం 160 ఎకరాల విస్తీర్ణంలో క్యాంపస్ ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ ఏవియేషన్ ఎడ్యు సిటీ కోసం పూసపాటి వంశీయులు రూ.1000 కోట్లు విలువైన భూమిని దానంగా అందించారు.ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టు కోసం 136.63 ఎకరాలు భూమిని అందించేందుకు మాన్సాస్ ట్రస్టు ముందుకు వచ్చింది. విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం వద్ద ఉన్న ఈ భూమిని ఏవియేషన్ ప్రాజెక్టుకు ఇచ్చేందుకు పూసపాటి వంశీయురాలు, అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో జీఎంఆర్ – మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్టుకు పూసపాటి రాజవంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని అదితి గజపతిరాజు కోరారుమరోవైపు విజయనగరం జిల్లా భోగాపురం వద్దఅల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. 2026 మే లేదా ఆగస్ట్ నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు విమానయాన శాఖ చర్యలు చేపడుతోంది. అయితే విమానయాన


రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా.. భోగాపురం సమీపంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీని ఏర్పాటుచేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏవియేషన్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల బ్రాంచ్‌లను ఇక్కడ ఏర్పాటు చేయించాలని లక్ష్యంయా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రైతుల వద్ద నుంచి సేకరించిన భూమి లేదా ప్రభుత్వ భూములలో ఈ ఎడ్యు సిటీని ఏర్పాటు చేయాలని తొలుత నిర్ణయం తీసుకుంది.

# ఆ రెండు పార్టీలు.. కమలంపై కయ్యానికి దిగుతాయా?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ , వైసీపీ అధినేత జగన్ ఇటీవల కొన్ని ప్రత్యేకమైన సిగ్నల్స్ పంపుతున్నారు. తాము బీజేపీకి వ్యతిరేకంగా భారీ యుద్ధం చేసేందుకు రెడీ అన్నట్లుగా వారు సంకేతాలు ఇస్తున్నారు. జగన్ ఎప్పుడూ లేని విధంగా ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలపై అవినీతి ఆరోపణలు చేస్తూండటం, కేసీఆర్ నేరుగా ప్రెస్‌మీట్‌లో మోడీ వచ్చాకే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతోందన్నట్లుగా మాట్లడుతూండటంతో ఏదో జరుగుతోం దన్న అభిప్రాయం బలపడుతోంది. వీరిద్దరూ ఇతర కూటముల్లోకి వెళ్లలేరు. కానీ కలసి రాజకీయాలు చేస్తే బలంగా ఉంటామని మాత్రం నమ్ముతున్నారు.దేశ రాజకీయాలంతా ఓ వైపు సాగుతూంటే.. బీఆర్ఎస్, వైసీపై మాత్రం మరో వైపు సాగుతూంటాయి.వారు కాంగ్రెస్ కూటమిలోకి వెళ్లలేరు. బీజేపీ కూటమిలోకి వెళ్లలేరు. కాంగ్రెస్ కూటమిలోకి వెళ్తే ఎక్కడ టార్గెట్ అవుతామో.. ఎక్కడ కేసుల పాలవుతా మోనన్న భయం ఉంటుంది. అదే సమయంలో వీర బీజేపీ కూటమిలో కి వెళ్లలేరు. ఇద్దరికీ ఓటు బ్యాంక్ సమస్య ఉంటుంది. జగన్ బీజేపీతో పొత్తులు పెట్టుకుంటే ఆయన పార్టీ నిర్వీర్యం అయిపోతుంది. కేసీఆర్ ఇప్పుడు చాలా ఓటు బ్యాంక్ ఆ పార్టీకి కోల్పోయారు కాబట్టి.. పొత్తులు పెట్టుకోవడానికి రెడీనే .కానీ బీజేపీనే ఆసక్తి చూపించడం లేదు. పార్టీని విలీనం చేయడానికి కూడా సిద్ధపడ్డారని సీఎంరమేష్ చెప్పారు. సాధ్యం కాలేదు. అందుకే తాము ఓ కూటమిగా ఉండాలని కేసీఆర్, జగన్ అనుకుంటున్నారు.జగన్ పుట్టినరోజు సందర్భంగా సజ్జల.. జగన్మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా చక్రం తిప్పుతారని జోస్యం చెప్పారు. అందరి లక్ష్యం అదే. కేసీఆర్ కూడా అలాంటి లక్ష్యం కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు.కానీ కలసి రావడం లేదు. గత ఎన్నికల్లో ఏపీ,తెలంగాణ, మహారాష్ట్ర ఇలా కొన్ని రాష్ట్రాలను టార్గెట్ చేసి రాజకీయాలు చేస్తే జీరో ఫలితం వచ్చింది. అటు జగన్ పరిస్థితి అంతే. అంతే వచ్చే ఎన్నికల్లో అయినా ఆ చక్రం తమ చేతికి వస్తుందని అనుకుంటున్నారు. వైసీప బలం తనకు అదనపు బలం అవుతుందని కేసీఆర్ అనుకుంటున్నారు. జగన్ అలా అనుకోకపోయినా.. ఇప్పటికైతే కేసీఆర్ తో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు.వచ్చే ఆరు నెలల్లో తమ రాజకీయ వ్యూహాన్ని మార్చుకుని బీజేపీపై వీరు యుద్ధం ప్రకటించబోతున్నారని తాజా పరిణామాలను బట్టి అర్థం అవుతోందని రాజకీయ వర్గాలంటున్నాయి. కానీ ఇప్పుడు మాట్లాడే మాటలన్నీ కేవలం బీజేపీకి తామున్నామని గుర్తు చేయడానికేనని కొంత మంది అంటున్నారు. ప్రస్తుతం బీజేపీ హైకమాండ్ వీరి ఉనికిని పెద్దగా గుర్తించడం లేదు. వీరు కనుక.., బీజేపీపై యుద్ధం ప్రకటిస్తే.. రాజకీయాల్లో కాస్త మార్పు వస్తుంది.

## పచ్చి ఉల్లిపాయలను రోజూ ఆహారంలో భాగంగా తింటే..

# కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



భారతీయుల వంటగదుల్లో సర్వసాధారణంగా కనిపించే వాటిల్లో ఉల్లిపాయ కూడా ఒకటి. ఇది దాదాపు అందరి వంటగదుల్లో ఉంటుందని చెప్పవచ్చు. వంటల్లో దీనిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. పకోడి, సలాడ్స్, సాండ్‌విచ్ వంటి వాటిల్లో కూడా ఉల్లిపాయను ఎక్కువగా వాడుతూ ఉంటారు. అలాగే చాలా మంది దీనిని భోజనంతో పాటు వివిధ రకాల చిరుతిండ్లతో నేరుగా తీసుకుంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో పచ్చి ఉల్లిపాయలను నేరుగా తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు మన ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. పచ్చిఉల్లిపాయలల్లో ఉండే పోషకాలు, వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

**బీపీ తగ్గేందుకు..:** ఉల్లిపాయలో క్వెర్సెటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరంలో వాపులను, అలర్జీ లక్షణాలను కూడా ఇది తగ్గిస్తుంది. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు అధిక రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. ఉల్లిపాయల విటమిన్ సి, బి విటమిన్లు, పొటాషియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇక చక్కెర వ్యాధితో బాధపడే వారికి కూడా ఉల్లిపాయలు ప్రయోజనకరంగా ఉంటాయి.

# బాలినేనికి కలిసి రాని కాలం



**ఒంగోలు,తెలంగాణ దిశ :** బాలినేని శ్రీనివాస్ రెడ్డి. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని పేరు. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా.. సీనియర్ పొలిటీషియన్‌గా పేరున్న బాలినేని ఒంగోలులో మంచి పట్టున్న నేత. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు.. ఆ పార్టీలో అసంతృప్తిగానే కొనసాగారు బాలినేని.గత ఎన్నికల తర్వాత..జనసేన గూటికి చేరారు. వైసీపీలో మంత్రిగా పనిచేసినా..తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదని..రెండున్నరేళ్లు మాత్రమే మంత్రి ఇచ్చారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ చాలాసార్లు అలకపాన్పు ఎక్కారు. ఎన్నికలకు ముందే జనసేనలో చేరాలని అనుకున్నా సమీకరణాలు సెట్ అవ్వకపోవడంతో వెయిట్ చేశారు.ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ నేరుగా బాలినేనిని పార్టీలోకి తీసుకున్నారు. ఆయన కూడా ఉత్సాహంగా జనసేనలో చేరారు. బాలినేని జనసేనలో చేరి ఏడాది దాటినా ఇప్పటికీ పార్టీలో సెట్ అయిపోలేదట. పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు అటు వైసీపీ నేతలు అప్పుడప్పుడు ఆయనపై దుమ్మెత్తిపోస్తున్నారు.ఇటు కూటమి పార్టీల లీడర్లు కూడా.. బాలినేని వైసీపీ కోవర్ట్ అంటూ టార్గెట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒంగోలు జిల్లాలో బాలినేనికి పరిస్థితులు అనుకూలంగా కనిపించడం లేదట. అక్కడున్న లోకల్ టీడీపీ లీడర్లు బాలినేనికి వ్యతిరేక గళం వినిపిస్తూనే ఉన్నారు. ఇక జనసేన మెల్లిగా బాలినేనిని ఓన్ చేసుకుంటున్నా అప్పుడప్పుడు కొన్ని సమస్యలు, ప్రోటోకాల్ ఇష్యూస్ వస్తున్నాయ్.ఇవన్నీ గమనించిన పవన్ కల్యాణ్ బాలినేనిపై సాఫ్ట్ కార్నర్ చూపిస్తున్నారట. బాలినేనికి రెండు వైపులా ఇబ్బందులు ఉన్నాయని పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. పైగా అన్నీ తట్టుకుని నిలబడుతున్నారంటూ బాలినేనిని అభినందించారు పవన్. దీంతో అధినేత మనసులో చోటు సంపాదించుకున్న బాలినేనికి త్వరలోనే ఏదో ఒక పదవి ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది.బాలినేనిని పార్టీలోకి తీసుకున్నప్పుడే ఆయనకు ఎమ్మెల్సీ పోస్ట్ ఇవ్వాలనుకున్నారట పవన్. ఆ టైమ్‌లో ఈక్వేషన్స్ కుదరలేదంటున్నారు. నాగబాబును మండలికి పంపడంతో జనసేనకు అవకాశం లేకుండా పోయిందట. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి జనసేనలో చేరిన జయమంగళ వెంకటరమణ స్థానాన్ని బాలినేనికి ఇవ్వాలని డిసైడ్ అయ్యారట.ఆ బెర్త్ విషయంలో కూడా చిక్కు వచ్చి పడింది. జయమంగళ వెంకటరమణ రాజీనామాను మండలి ఛైర్మన్ ఆమోదించకుండా చాలా కాలంగా పెండింగ్‌లో పెట్టారు. ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలోకి వెళ్లింది. జయమంగళ రిసిగ్నేషన్ యాక్సెప్ట్ అయితే ఎమ్మెల్సీ స్థానం బాలినేనికి ఇవ్వడానికి రెడీగా ఉన్నారట పవన్.అయితే మండలి ఛైర్మన్ ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనని బాలినేని ఎదురుచూడక తప్పట్లేదు. దీంతో మొత్తానికి బాలినేనికి టైమ్ బాలేదన్న చర్చ జరుగుతోంది. అధికార పార్టీలో ఉన్నానన్న ఫీల్ లేకుండా పోయిందంటున్నారు. వైసీపీలో ఎలా అయితే ఇబ్బంది పడ్డారో జనసేనలో కూడా అంతకు మించి ఇబ్బందులు పడుతున్నారట బాలినేని. అయితే జనసేన అధినేత పవన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉండటం బాలినేనికి కలిసొచ్చే అంశమంటున్నారు. బాలినేనికి కోరుకున్న పదవి దక్కేదెప్పుడో చూడాలి మరి.

# సర్ తో అంతా సరౌతుందా?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. మరోవైపు మేధావి వర్గం సైతం అభ్యంతరాలు చెబుతోంది. ఈ సవరణలో భాగంగా చాలా రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారు. దీంతో ఇది దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఎన్నికల సంఘం తాజాగా తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాల ప్రకారం తమిళనాడులోని 97.37 లక్షల ఓట్లను తొలగించినట్లు ఈసీ అధికారికంగా ప్రకటించింది. గుజరాత్ లోను 73 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించారు. తొలుత బీహార్లో ఈ ప్రక్రియ చేపట్టి ఎన్నికలు నిర్వహించారు. అక్కడ ఎన్డీఏ ఘనవిజయం సాధించడంతో ప్రత్యేక సమగ్ర సవరణ అనేది రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నది అనే వాదన బలపడింది. ప్రజాస్వామ్యం పారదర్శకంగా ఉండాలన్న ఆలోచనతోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. బీహార్లో ప్రత్యేక ఏజెన్సీ ద్వారా అధ్యయనం చేసిన తరువాత మాత్రమే ఈ ప్రక్రియ చేపట్టినట్లు చెప్పుకోస్తోంది ఈసీ.

వాస్తవానికి ప్రతి రాష్ట్రంలోనూ మరణించిన వారి పేరుతో ఓట్లు ఉంటున్నాయి. వలస వెళ్లిన వారి పేరుతో ఓట్లు ఉంటున్నాయి. ఒక్కొక్కరికి రెండు చోట్ల కూడా ఓట్లు ఉంటున్నాయి. ఈ విషయంలో ప్రత్యేక సమగ్ర సవరణ మంచిదే. కానీ ప్రజలతో పాటు మేధావుల సందేహాలను నివృత్తి చేయడంలో మాత్రం ఎలక్షన్ కమిషన్ అనుకున్న స్థాయిలో శ్రద్ధ చూపడం లేదు. అందుకే రాజకీయ పార్టీల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల సంఘం మాత్రం ఈ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరుగుతోందని స్పష్టం చేస్తోంది. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల అనంతరం అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పిస్తున్నామని.. అర్హులైన వాటర్లు తమ పేరును తొలగించబడితే సంబంధిత బూత్ లెవెల్ అధికారులను కానీ.. ఈసీ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచిస్తుంది. తుది జాబితా విడుదలకు ముందు అన్ని అభ్యంతరాలను పరిశీలిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే బీహార్లో తమ ఓట్లు గల్లంతయ్యాయని.. చాలామంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తమ ఓట్లను దూరం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికల కమిషన్ అభ్యంతరాలు ఉంటే చెప్పాలని చెబుతోంది. తమ ఓటు ఉందో లేదో తెలుసుకోవాలని సూచిస్తుంది. అయితే ఇప్పటివరకు తమ సొంత ప్రాంతంలో ఓటు వేసేవారు.. తాము నిజంగా ఓటర్లమని ధ్రువీకరించుకోవాల్సి వస్తోంది. దీనిపైనే ఎక్కువగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. చనిపోయారని చెప్పి చాలా మంది ఓట్లను తొలగించారు. అటువంటి వారు న్యాయస్థానాలను ఆశ్రయించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఈ సమగ్ర సవరణ అనేది మంచి కార్యక్రమమే. కానీ సరైన అధ్యయనం చేయకుండా చేస్తే మాత్రం ఇబ్బందికరమే. మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ఓటు అనేది ఆయుధం. అటువంటి ఓట్లను సవరించే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. బీహార్లో అధ్యయనం చేసిన తరువాత మాత్రమే మిగతా రాష్ట్రాల్లో చేస్తున్నామని ఎలక్షన్ కమిషన్ చెబుతోంది. కానీ ఈ అధ్యయనం ఎవరు చేశారు? ఏ సంస్థ చేసింది? ఏమని నివేదిక ఇచ్చింది? అనే విషయాలను మాత్రం ఎలక్షన్ కమిషన్ బయట పెట్టడం లేదు. అందుకే ఇప్పుడు అందరిలోనూ అదే అనుమానం. దేశవ్యాప్తంగా సమాజం పట్ల అవగాహన ఉన్న పౌరులతో పాటు తటస్థులు, మేధావులు ఇదే విషయంపై ప్రశ్నిస్తున్నారు. కానీ ఎన్నికల కమిషన్ నుంచి ఆశించిన స్థాయిలో జవాబు రావడం లేదు.ఇప్పటికే ఎన్ డి ఏ పై ఒక అపవాదు ఉంది. ఈవీఎంల టెంపరింగ్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. దానిపై ఒక వైపు గలాటా నడుస్తుంటే.. కొత్తగా సమగ్ర సవరణ విషయంలో ఎన్నికల కమిషన్ ఎంత జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. రాజ్యాంగబద్ధమైన ఓ స్వతంత్ర సంస్థగా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎన్నికల కమిషన్ పై ఉంది. దానినే గుర్తు చేస్తున్నారు మేధావులు. ఆపై పౌర సమాజం. ఇక తేల్చుకోవాల్సింది ఎన్నికల కమిషన్ మాత్రమే.

# ప్రపంచాన్ని చుట్టేయండి



ప్రముఖ నటి రష్మిక మందన్న తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులకు తన తాజా ట్రిప్ విశేషాలను పంచుకున్నారు. అందమైన ఫోటోలతో పాటు జీవితంపై స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. తెల్లటి దుస్తులు ధరించి, తలలో తెల్లటి పువ్వు పెట్టుకున్న ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ రాశారు. “ప్రపంచాన్ని చుట్టేయండి. అన్వేషించండి. తప్పులు చేయండి, మిమ్మల్ని మీరు క్షమించుకోండి. ప్రేమించండి. బిగ్గరగా నవ్వండి. సంతోషంగా జీవించండి. మీ జీవితాన్ని, ఇతరులను, మిమ్మల్ని మీరు గౌరవించుకోండి. దయతో ఉండండి” అంటూ తన ఫ్యాన్స్‌కు స్ఫూర్తినిచ్చారు. ఇటీవల రష్మిక నటించిన ‘ది గర్ల్‌ఫ్రెండ్’ చిత్రం విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రశంసలు కురిపించారు.

సినిమాలోని ఒక కీలక సన్నివేశాన్ని షేర్ చేస్తూ “తప్పక చూడాల్సిన సినిమా” అని పేర్కొన్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ రొమాంటిక్ డ్రామాలో రష్మిక నటనకు విమర్శకుల నుంచి మంచి మార్కులు పడ్డాయి. రష్మిక అప్పుడప్పుడు తన పోస్టులతో అభిమానులను ఆలోచింపజేస్తుంటారు. కొన్ని రోజుల క్రితం ‘ఫెమినిన్ ఎనర్జీ’ గురించి ఆమె చేసిన పోస్ట్ కూడా బాగా వైరల్ అయింది. మహిళలు ఒకరికొకరు తోడుగా నిలిస్తే అద్భుతాలు చేయగలరని, వారి శక్తి అన్‌స్టాపబుల్ అని ఆమె ఆ పోస్టులో అభిప్రాయపడ్డారు.

# స్టెప్పేస్తే భూకంపం అంటున్న ఉస్తాద్ భగత్ సింగ్..



పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీ రోల్ పోషిస్తోంది. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది.ముందుగా ప్రకటించిన ప్రకారం మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా ప్రోమోను లాంచ్ చేశారు. దేవీ శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ పాటను భాస్కర బట్ల రాయగా.. విశాల్ దద్‌లానీ పాడాడు. పవన్ కల్యాణ్‌లోని స్టైలిష్ అవతార్‌ను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు ప్రోమో చెప్పేస్తుంది. రంపంపం రంపంపం స్టెప్పేస్తే భూకంపం అంటూ పవన్ కల్యాణ్ వేసే స్టైలిష్ స్టెప్పులు స్టేజ్ షేక్ అవడం గ్యారంటీ అని ప్రోమో చెబుతోంది. ఇక తమ అభిమానహీరో మ్యానరిజాన్ని చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతూనే.. పూర్తి సాంగ్ కోసం ఎదురుచూస్తున్నారు. భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది..అంటూ ఉస్తాద్‌భగత్ సింగ్‌లోతనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.గబ్బర్ సింగ్ లాంటిబ్లాక్ బస్టర్‌కాంబినేషన్‌లో వస్తున్న సినిమాకావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈచిత్రాన్ని మార్చి 26న- 2026కు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# చిరంజీవి సినిమాలో బంపర్ ఆఫర్ కొట్టేసిన కేరళ బ్యూటీ





‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 5వ తేదీన పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి.

పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ను ఎంపిక చేశారని సమాచారం. ఇప్పటికే ప్రభాస్ సరసన నటిస్తున్న మాళవిక, గతంలో ‘తంగలాన్’లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా, ‘మిరాయ్’ చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించను న్నారు. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో

ఫుల్ జోష్ మీదున్నారు. ఇప్పటికే యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో ‘విశ్వంభర’ చిత్రాన్ని పూర్తి చేయగా, మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలుపెడు తుండటం ఆయన స్పీడ్‌కు అద్దం పడుతోంది.

# సినిమా..

## యంగ్ హీరోయిన్ కృతి శెట్టి భయానక అనుభవం..

## “నా రూమ్‌లో ఆత్మ కనిపించింది” అంటూ కామెంట్




యువ కథానాయిక కృతి శెట్టి ఇటీవల ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెన్నులో వణుకు పుట్టించే అనుభవాన్ని పంచుకున్నారు. సినిమా షూటింగ్‌కు ఒక్క రోజు ముందు హొటల్ రూమ్‌లో తనకూ, తన అమ్మకూ ఆత్మలాంటి ఆకారం కనిపించిందని పేర్కొన్నారు. ఈ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ‘ఉప్పెన’ చిత్రంతో ఒక్కసారిగా స్టార్‌డమ్ అందుకున్న కృతి శెట్టి, తరువాత వరుస సినిమాల్లో నటించినప్పటికీ పెద్ద విజయాలు అందుకోలేకపోయింది. దీంతో తమిళం, మలయాళం రంగాల్లో అవకాశాలపై దృష్టి పెట్టిన ఆమె ప్రస్తుతం కార్తీ హీరోగా నటించిన వా వాతియర్ (తెలుగులో ‘అన్నగారు వస్తారు’) మూవీ ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ క్రమంలో కృతి మాట్లాడుతూ.. అన్నగారు వస్తారు షూటింగ్‌కు ఒక రోజు ముందు నేను, మా అమ్మ హొటల్‌లో ఉండగా ఆత్మ లాంటి ఆకారం కనిపించిందని చెప్పింది. వెంటనే లైట్ ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో ఆ ఆకారం మాయమైందని చెప్పింది. తుళు సంస్కృతికి చెందినవారమైన తమ ఇంట్లో పూర్వీకులను దైవంలా పూజించే సంప్రదాయం ఉందని, ఇలాంటి అతీత శక్తులపై విశ్వాసం ఎప్పటినుంచో ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటనతో తన విశ్వాసం మరింత పెరిగిందని చెప్పారు. ‘అన్నగారు వస్తారు’ సినిమాలో కృతిశెట్టి పాత్ర ఆత్మలతో మాట్లాడే పాత్రగా ఉండటం వల్ల ఆమె ఈ అనుభవాన్ని ప్రమోషన్ కోసమే చెప్పిందా? లేక నిజంగానే ఆత్మను చూసిందా? అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. త్వరలోనే సినిమా విడుదల కానుండటంతో కృతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. సినిమా ప్రమోషన్ కోసం సృష్టించిన హైపా,లేక నిజంగా అనుభవించిన ఘటననా? అనేది మాత్రం రాబోయే రోజుల్లో తెలియనుంది. కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న కృతి శెట్టికి ఈ చిత్రం మంచి విజయం దక్కాలని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# సక్సెస్ లేకపోతే ఎవరైనా ‘జీరో’నే: నటి ఇంద్రజ



1990లలో కథానాయికగా వెండితెరపై సందడి చేసిన అందాల తార ఇంద్రజ. హీరోయిన్స్ మధ్య గట్టి పోటీ నడుస్తున్న సమయంలో ఆమె ఎంట్రీ ఇచ్చారు. తనకి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రస్తుతం ఆమె కేరక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేస్తూ బిజీగానే ఉన్నారు. తాజాగా ‘బిగ్ టీవీ’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. “ నాకు ఊహ తెలిసే సమయానికే మా అమ్మ హార్టు పేషంట్. ఒకసారి అమ్మకి అత్యవసరంగా సర్జరీ చేయించవలసి వచ్చింది. నా కంటే చిన్నవాళ్లయిన చెల్లెళ్లు ఏమీ చేయలేని పరిస్థితి. అప్పటికి నేను ఒక సినిమాలో చేస్తున్నాను. వాళ్లకి పరిస్థితి చెప్పినా, నాకు ఇవ్వవలసిన డబ్బు కూడా ఇవ్వలేదు. చివరికి మా పరిస్థితికి జాలిపడి ఇద్దరు డాక్టర్లు సర్జరీ పూర్తి చేశారు. ఆ తరువాత నిదానంగా డబ్బు సర్దుబాటు చేశాము. అందువలన నన్ను ఎవరైనా సాయం అడిగితే కాదనలేను” అని అన్నారు. “ఇప్పుడు రోజులు మారిపోయా యి. ఎవరికైతే మంచి జరగాలని కోరుకుంటూ సాయం చేస్తున్నామో .. వాళ్ల నుంచే మనం ఎదురుదెబ్బలు తినవలసి వస్తోంది. ఇలాంటి సంఘటనల వల్లనే మనుషుల మీద మనుషులకు నమ్మకం పోతోంది .. ‘మనీ’ మీద ఉన్న ప్రేమ అంతకంతకూ పెరిగిపోతోంది. ఎంత గుణవంతులైనా .. ఎంత చదువుకున్నా .. ఎంత ప్రతిభ ఉన్నా డబ్బులేకపోతే ‘జీరో’గానే చూస్తారు. ఇప్పుడు ఎవరైనా సరే మనతో కాదు, మన సక్సెస్ తో .. మన స్టేటస్ తో మాత్రమే మాట్లాడుతున్నారు” అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఇది ధనుష్‌కు మాత్రమే సొంతమైన ఘనత



ఒకస్టార్ హీరో నుంచి ఒకే ఏడాది మూడు సినిమాలు రిలీజ్ కావడమే అరుదైన విషయం. అలాంటిది వేర్వేరు భాషల్లో ఆ మూడు సినిమాలు చేయడం.. ఆ మూడూ ఆయా భాషల్లో విజయవంతం కావడం ఇంకాఅరుదైన ఘనతే. తమిళ స్టార్ హీరో ధనుష్‌కు ఈ రికార్డు సొంతమైంది. అతను ఈ ఏడాది జూన్‌లో ‘కుబేర’ చిత్రంతో పలకరించాడు. ‘సార్’ తర్వాత అతను చేసిన రెండో తెలుగు చిత్రమిది. శేఖర్ కమ్ముల రూపొందించిన ఈ చిత్రం తెలుగులో మంచి విజయం సాధించింది. తమిళంలో మాత్రం ‘కుబేర’ సరిగా ఆడలేదు. స్టార్‌పవర్ లేకపోతే అంతేగా! ఆ తర్వాత ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ‘ఇడ్లీ కడై’ సినిమా అక్టోబరు మొదటి వారంలో రిలీజైంది. ఆ చిత్రం తెలుగులో కూడా విడుదలైనప్పటికీ.. ఇక్కడ సరిగా ఆడలేదు. కానీ ధనుష్ సొంత భాష అయిన తమిళంలో పెద్ద హిట్టే అయింది. ఓటీటీలోకి వచ్చాక ఈ సినిమాకు మరింత ఆదరణ దక్కింది. దర్శకుడిగా వరుసగా నాలుగో చిత్రంతోనూ అతను సక్సెస్ అందుకున్నాడు. ఇప్పుడిక ‘తేరే ఇష్క్ మే’ సినిమాతో ధనుష్ హిందీలో కూడా జయకేతనం ఎగురవేశాడు. తనకు ‘రాన్‌జానా’ రూపంలో మరపురాని సినిమాను అందించిన ఆనంద్.ఎల్.రాయ్ దర్శకత్వంలో ధనుష్ నటించిన చిత్రమిది. కృతి సనన్ కథానాయిక. ఇంటెన్స్ టీజర్, ట్రైలర్‌లతో ఆకట్టుకున్న ‘తేరే ఇష్క్ మే’ గత శుక్రవారమే మంచి అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి పాజిటివ్ రివ్యూలు, టాక్ వచ్చాయి. తొలి రోజు ఇండియాలో రూ.15 కోట్ల నెట్ వసూళ్లతో ‘తేరే ఇష్క్ మే’ మంచి ఓపెనింగ్ వచ్చింది. తర్వాతి రెండు రోజుల్లోనూ ఈ సినిమా కలెక్షన్లు స్టడీగా ఉన్నాయి. ఫస్ట్ వీకెండ్లో ఇండియా వరకే హాఫ్ సెంచరీ కొట్టింది ‘తేరే ఇష్క్ మే’. వీకెండ్ తర్వాత కూడా సినిమాకు మంచి రెస్పాన్సే వస్తోంది. ధనుష్‌కు బాలీవుడ్లో మరో హిట్ పడిందన్నది స్పష్టం. ఈ సినిమాలో తన నటనకు సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఇలా ఒకే ఏడాది ఒక హీరో మూడు భాషల్లో హిట్లు కొట్టడం ఒక రికార్డని చెప్పొచ్చు. దీన్ని ఇంకెవ్వరూ బద్దలు కొట్టలేరేమో.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215